




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి: 04 సంచిక: 199 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 28 బుధవారం ఆగస్టు 2024 పేజీలు: 12 వెల: రూ. 6/-





# నెక్స్ట్ టార్గెట్?

> సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారని విమర్శించారు. నాలుగు రోజుల హీరో అన్నట్లు రేవంత్ హైడ్రామా చేస్తున్నారని.. గతంలో అయ్యప్ప సొసైటీలో కూల్చివేతల విషయంలో ఇలాగే చేశారని గుర్తు చేశారు.అటు హైడ్రా కూల్చివేతలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ. కొన్ని ప్రభుత్వ భవనాలు ఎఫ్‌టీఎల్‌లో కట్టారని.. వాటిని కూడా కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్‌రోడ్ కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయం దగ్గర నీటికుంట ఉండేదని.. మరి దాని పరిస్థితేంటని నిలదీశారు.ఎవరి కామెంట్ ఎలా ఉన్నా.. చెరువులు కబ్జా చేసిన వారిని వదిలిపెట్టేది లేదని మరోసారి తేల్చేశారు సీఎం రేవంత్. ఎంత ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గేది లేదన్నారు.

**లిస్ట్‌లో నెక్స్ట్ ఎవరున్నారే దానిపై ఉత్కంఠ**

**ఇప్పటి వరకు ఒక లెక్క...ఇప్పటి నుంచి ఒక లెక్క అంటున్న హైడ్రా**

**ఎంత ఓత్తిడి ఉన్నా...ఎవరున్నా తగ్గేదేలే అంటున్న సర్కార్**

**చెరువులను కాపాడతామంటున్న సీఎం రేవంత్**

**ఇప్పటి వరకు 43.94 ఎకరాల ఆక్రమిత భూమి స్వాధీనం**

**హైడ్రా చుట్టూ రాజకీయం**

**హైదరాబాద్, ఆగస్టు 27,** హైడ్రా..తెలంగాణలో ఇప్పుడు ఎవరి నోట విన్నా దీని గురించే చర్చ జరుగుతోంది. ఇప్పటికే అనేక అక్రమ కట్టడాలు హైడ్రా కూల్చివేసినప్పటికీ.. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చిన తరువాత.. హైడ్రా సెంటర్ ఆఫ్ డిస్కషన్‌గా మారిపోయింది. హైడ్రా నెక్స్ట్ టార్గెట్ ఏంటి ? తరువాత ఎవరి కట్టడాలను హైడ్రా బుల్డోజర్లు కూల్చబోతున్నాయనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఎన్నో అక్రమణ నిర్మాణాలను హైడ్రా టార్గెట్ చేస్తున్నప్పటికీ..

మిగతా 2లో


## ఎంఎల్‌సి కవితకు

# కండీషన్ బెయిల్

**తీహార్ జైలు నుంచి విడుదల**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బెయిల్ మంజూరైంది. ఇడి, సిబిఐ కేసుల్లో కవితకు సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. కవిత బెయిల్‌కు మూడు ప్రధానమైన కారణాలను కోర్టు తెలిపింది. తుది ఛార్జిషీట్‌ను సిబిఐ దాఖలు చేయగా ఇడి దర్యాప్తు పూర్తి చేసిందని వివరించింది.

2



## నేను కేసీఆర్ బిడ్డను..

# తప్పు చేసే ప్రసక్తే లేదు

**మొండిదాన్ని.. మంచిదాన్ని.**

**అనవసరంగా నన్ను జగమొండిని చేశారు**

**చట్టబద్దంగా పోరాడుతాం: ఎమ్మెల్సీ కవిత**



2

## సీజనల్ వ్యాధులపట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**పట్టణాలు, గ్రామాల్లో నివారణ చర్యలు చేపట్టాలి**

**దోమల నివారణకు ఫాగింగ్ ముమ్మరం చేయండి**

**ఉదాసీనం గా వ్యవహరిస్తే చర్యలు**

**సీఎం రేవంత్ రెడ్డి**

2



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కుతోనే

# కవితకు బెయిల్

**ఇక విలీనం ఒక్కటే మిగిలింది**

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్**



2

# హైడ్రాకు మరిన్ని అధికారాలు...

**పోలీస్ స్టేషన్ స్టేటస్ ఇచ్చే యోచన**

**ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం**

**అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలపై చర్చలు**

**హైదరాబాద్, ఆగస్టు 27,** హైదరాబాద్‌ను గత ప్రభుత్వం విశ్వనగరంగా తీర్చిదిద్దింది. ఇందుకోసం మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేశారు. దీంతో పెట్టుబడులు భారీగా వచ్చాయి. ఐటీరంగం గణనీయంగా అభివృద్ధి చెందింది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హైదారాబాద్ అభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టిపెట్టింది. ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్క సీటు గెలవకపోయినా.. రాష్ట్ర రాజధానిని ఫ్యూచర్ సిటీగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవలే అమెరికా, దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లొచ్చారు. భారీగానే పెట్టుబడులు వచ్చేలా ఎంవోయూ చేసుకున్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావాలంటే.. ముందుగా ముంపు సమస్య తొలగిపోవాలని భావించారు. అందుకు కబ్జాలే కారణమని గుర్తించారు. ఈ క్రమంలో వందలాది చెరువులను కబ్జాల చెర విడిపించాలని నిర్ణయించారు. ఇందుకోసం హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్సిబుల్ అసెట్) ఏర్పాటుచేశారు. పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. దీంతో నెల రోజులుగా హైడ్రా పని మొదలు పెట్టింది. రాజకీయ నాయకులు, అధికార పక్షం, ప్రతిపక్షం, సెలబ్రిటీలు అనే తేడా లేకుండా కబ్జాలను కూల్చివేస్తోంది.



ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలోని ఆక్రమణలను తొలగిస్తోంది. భవనాలను నేలమట్టం చేస్తోంది. తాజాగా ప్రముఖ సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేసింది. మరోవైపు జన్వాడలోని కేటీఆర్ ఫామ్ హౌస్‌గా భావిస్తున్న భవనాన్ని కూల్చేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో కేటీఆర్ స్నేహితుడు హైడ్రాపై కోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు హైడ్రా పరిధి, అధికారాలు, చట్టబద్ధతను ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో హైడ్రాకు మరింత పవర్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.'హైడ్రా అనేది ఒక కార్యనిర్వాహక వ్యవస్థ. ఇది జీవో నెం.99 ద్వారా ఏర్పడింది. జులై 19న ఇది జీవో వచ్చింది. జీవోలకు సహజంగానే చట్టబద్ధత ఉంటుంది. గతంలో ఇదే విధంగా

మిగతా 2లో

## హైడ్రా పేరిట

# డ్రామా

**మాయమాటలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్**

**రైతులను మోసం చేసిన ప్రభుత్వం**

**ఎంపీ ఈటల రాజేందర్**



హైడ్రా పేరిట సీఎం రేవంత్‌రెడ్డి డ్రామా ఆడుతున్నాడని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. మంగళవారం ఆయన హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో మాట్లాడారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఎంఎల్‌సి కవితకు కండీషన్ బెయిల్

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బెయిల్ మంజూరైంది. ఇడి, సిబిఐ కేసుల్లో కవితకు సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. కవిత బెయిల్‌కు మూడు ప్రధానమైన కారణాలను కోర్టు తెలిపింది. తుది ఛార్జిషీట్‌ను సిబిఐ దాఖలు చేయగా ఇడి దర్యాప్తు పూర్తి చేసిందని వివరించింది. నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదని, అందుకే కవితకు బెయిల్ మంజూరు చేస్తున్నామని, మహిళగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని కోర్టు తెలిపింది. ఇడి, సిబిఐ కేసుల్లో పది లక్షల చొప్పున బాండ్లు సమర్పించాలని చెప్పింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవిత ఆరోపణలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. మార్చి 15న ఎంఎల్‌సి కవితను ఇడి అధికారులు అరెస్టు చేశారు. ఐదు నెలలగా ఆమె తిహార్ జైలులో ఉన్నారు.ఇవాళ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత దాఖలు చేసిన పిటిషన్ పై దేశ అత్యున్నత న్యాయస్థానం విచారించింది. ఇరువర్గాల న్యాయవాదుల వాదనలు విన్న ధర్మాసనం.. కవితకు షరతులతో కూడిన బెయిల్ ను మంజూరు చేసింది. ఒక్కో కేసులో రూ.10 లక్షల విలువైన షూరిటీలు సమర్పించాలని కండిషన్ పెట్టింది. పాస్ పోర్టు కూడా అప్పగించాలని.. అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడని ఆదేశించింది కోర్టు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా కవిత భర్త, పిల్లలు, కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. జైలు నుంచి బయటకు వచ్చిన కవిత.. తన కొడుకును భర్తను గట్టిగా కౌగిలించుకుని కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. రేపు మధ్యాహ్నం ఢిల్లీ నుంచి కవితతోపాటు కేటీఆర్, హరీశ్ రావులు హైదరాబాద్ కు చేరుకోనున్నారు.

## నేను కేసీఆర్ బిడ్డను.. తప్పు చేసే ప్రసక్తే లేదు.

ఢిల్లీ: తీహార్ జైలు నుంచి విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నన్ను అన్యాయంగా జైల్లో పెట్టినవారికి వడ్డీతో సహా చెల్లిస్తానని కవిత వార్నింగ్ ఇచ్చారు. సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం కాసేపటి క్రితం కవిత జైలు నుంచి విడుదల అయ్యింది. ఈ సందర్భంగా కుబుంబ సభ్యులను కౌగిలించుకుని కవిత ఎమోషన్ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత పిల్లలను వదిలి ఐదున్నర నెలలు జైలులో ఉండటం ఇబ్బందికర విషయం. నేను కేసీఆర్ బిడ్డను.. తప్పు చేసే ప్రసక్తే లేదు. మొండిదాన్ని.. మంచిదాన్ని. అనవసరంగా నన్ను జైలుకు పంపి జగమొండిని చేశారు. నన్ను నా కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. చట్టబద్ధంగా నా పోరాటం కొనసాగిస్తా. క్షేత్ర స్థాయిలో మరింత నిబద్ధతగా పనిచేస్తాం" అని కవిత వార్నింగ్ హెచ్చరించారు.

## బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కుతోనే కవితకు బెయిల్

హైదరాబాద్: బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బెయిల్ ఊహించిందేని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్‌సి మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పై విమర్శలు చేసి తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియాలో వీడియోను మహేష్ కూమార్ గౌడ్ పోస్టు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కుతోనే కవితకు బెయిల్ వచ్చిందన్నారు. మొన్నటి వరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని రెండు పార్టీలు చూశాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బిఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇచ్చిందని, బిజెపికి బిఆర్ఎస్ దాసోహంగా మారిందని మహేశ్ కుమార్ ఆరోపణలు చేశారు. హరీష్, కెటిఆర్ లు ఢిల్లీలో బిజెపి నేతల చుట్టూ ఆపద మొక్కులు మొక్కారని ఎద్దేవా చేశారు. బిజెపి నేతల ఇళ్ల చుట్టూ తిరిగి వాళ్ల కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని విమర్శలు గుప్పించారు. ఇదే విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని, బిజెపి, బిఆర్ఎస్ లు కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని మహేశ్ కుమార్ ధ్వజమెత్తారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలు అవుతుందని, ఇంకా విలీనం ఒక్కటే మిగిలిందని చురకలంటించారు.

## హైడ్రా పేరిట రేవంత్ డ్రామా

కమలాపూర్, ఆగస్టు 27: హైడ్రా పేరిట సీఎం రేవంత్‌రెడ్డి డ్రామా ఆడుతున్నాడని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. మంగళవారం ఆయన హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నడూ ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా సక్కగా పదవి చేపట్టని రేవంత్‌రెడ్డి మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యాడని ఆరోపించారు. 'అబద్ధాలాడే వాళ్లనే ప్రజలు ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటరు. ప్రభుత్వం వస్తది, నిజం చెప్పేవాళ్లని ఎన్నుకోరు' అని రేవంత్‌రెడ్డి అమెరికాలో చెప్పాడని, ఇప్పుడే అదే నిజమైందని అన్నారు. ఎన్నికల ముందు 65 లక్షల మంది రైతులు ఉన్నారని, రూ.48 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు 45 లక్షల మంది రైతులే ఉన్నారని, 34వేల కోట్లు సరిపోతుందని చెప్పి, చివరకు రూ. 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశాడని దుయ్యబట్టారు.

## నెక్ట్స్ టార్గెట్

లిస్ట్‌లో నెక్ట్స్ ఎవరున్నారే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అటు తెలంగాణ రాజకీయాలు కూడా ఇప్పుడు హైడ్రా చుట్టూ నడుస్తున్నాయి. కాగా హైడ్రా కూల్చివేతలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్ అయ్యారు. హైడ్రా పేరుతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారని విమర్శించారు. నాలుగు రోజుల హీరో అన్నట్లు రేవంత్ హైడ్రామా చేస్తున్నారని.. గతంలో అయ్యప్ప సొసైటీలో కూల్చివేతల విషయంలో ఇలాగే చేశారని గుర్తు చేశారు.అటు హైడ్రా కూల్చివేతలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ. కొన్ని ప్రభుత్వ భవనాలు ఎఫ్‌టీఎల్‌లో కట్టారని.. వాటిని కూడా కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్‌రోడ్ కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయం దగ్గర నీటికుంట ఉండేదని.. మరి దాని పరిస్థితేంటని నిలదీశారు.ఎవరి కామెంట్ ఎలా ఉన్నా.. చెరువులు కబ్జా చేసిన వారిని వదిలిపెట్టేది లేదని మరోసారి తేల్చేశారు సీఎం రేవంత్. ఎంత ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గేది లేదన్నారు. కబ్జాదారుల చెర నుంచి చెరువులు రక్షిస్తామన్నారు. చెరువులు కబ్జా చేసే వారి భరతం పడతామన్నారు. చెరువుల్లో శ్రీమంతులు ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారని.. ఫాంహౌస్‌ల డ్రైనేజీ కాల్వలను గండిపేటలో కలిపారని ఆరోపించారు.ఇప్పటివరకు తాము కూల్చివేసిన నిర్మాణాలపై హైడ్రా ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. 18 ప్రాంతాల్లో ఇప్పటివరకు కూల్చివేతలు జరిపినట్లు తెలిపింది. 43.94 ఎకరాల ఆక్రమిత భూమి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్, ప్రో కబడ్డీ యజమాని అనుపమకు చెందిన భవనాన్ని కూల్చివేసినట్లు వివరించింది. కావేరి సీడ్స్ యజమాని భాస్కరరావు, మంథని భాజపా నేత సునీల్‌రెడ్డి, బహదూర్‌పురా ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మహ్మద్ మీర్జా, నందగిరిహిల్స్‌లో ఎమ్మెల్యే దానం నాగేందర్ మద్దతుదారుడు, చింతల్‌లో బీఆర్ఎస్ నేత రత్నాకరం సాయిరాజు, కాంగ్రెస్ నేత పళ్లంరాజు సోదరుడికి చెందిన నిర్మాణాల్ని కూల్చివేసినట్లు తెలిపింది. అయితే ఇప్పటివరకు ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అన్నట్టు.. ఇక ముందు హైడ్రా ఎవరి ఆక్రమణలపై గురిపెడుతుందన్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## హైడ్రాకు మరిన్ని అధికారాలు...

1985లో ఒక జీవో ద్వారా ఏసీబీ ఏర్పడింది. అదే విధంగా జీవో ద్వారా విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ వ్యవస్థ కూడా ఏర్పడింది. ఇలా జీవో ద్వారా ఏర్పడిన సంస్థలకు రాజ్యాంగ పరంగా కార్యనిర్వాహక అధికారం ఉంటుంది. గతంలో ప్లానింగ్ కమిషన్, లా కమిషన్ కూడా ఇలాగే కార్యనిర్వాహక ఆదేశాలతో ఏర్పడ్డాయి. జీవోల ద్వారా ఏర్పడిన వ్యవస్థలకు చట్టబద్ధత ఉండదు అనడానికి లేదు. ఆక్రమణల తొలగింపు అనేది స్థానిక సంస్థల భాగస్వామ్యంతో చేపట్టాలన్నది హైడ్రా జీవోలోనే ఉంది. ఆ ప్రకారమే ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను తొలగిస్తుంది.బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. హైడ్రాకు పోలీస్ స్టేషన్ స్టేటస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనివల్ల నేరుగా హైడ్రానే ఎఫ్ఐఆర్ ఫైల్ చేసేందుకు వెసులుబాటు కలుగుతుంది. దీనిపై ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. ఇక హైడ్రా కూల్చివేసిన భవనాలకు గతంలో పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకునే విషయంపై ఉన్నతాధికారులతో ప్రభుత్వం చర్చలు జరుపనుంది.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రేయింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.

జీహెచ్ఎంసీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారం తీసుకొని సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## తూనికలు, కొలతలపై తనిఖీలు ముమ్మరం

**నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్**



హైదరాఆద్, ఆగస్టు 27 తూనికలు, కొలతలపై తనిఖీలను ముమ్మరం చేయాలని, అవకతవకలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఈవోడీబీ(ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్) చట్టం పేరుతో వినియోగదారుల హకులకు భంగం కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో జరిగిన తూనికలు, కొలతల శాఖ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తూనికలు, కొలతల శాఖపై వినియోగదారుల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. పెట్రోల్‌బంక్‌లతో పాటు వేయింగ్ మిషన్లపై నిఘా పెంచాలని చెప్పారు. తూనికలు కొలతల శాఖలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమీక్షలో పౌరసరఫరాల శాఖ, తూనికలు కొలతల శాఖ ముఖ్యకార్యదర్శి డీఎస్ హన్, సహాయ కార్యదర్శి ప్రియాంక, అసిస్టెంట్ కంట్రోలర్ రాజేశ్వర్‌తోపాటు అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

# తెలంగాణకు ఏటా 200 మెగావాట్ల విద్యుత్తు

**ఎన్ఎల్‌సీతో రాష్ట్ర ప్రభుత్వం పీపీఏ చేసుకోవాలి:**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్, ఆగస్టు 27 : నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్ఎల్‌సీ) నుంచి తెలంగాణకు ఏటా 200 మెగావాట్ల సౌరవిద్యుత్తు అందనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ ఏజెన్సీ (ఐఆర్ఈడీఏ) పథకంలో భాగంగా ఎన్ఎల్‌సీ 510 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని గుజరాత్‌లోని కచ్ జిల్లా బిబర్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు విలువ రూ.1,214 కోట్ల అని, 2025 జూన్ నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభమ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇందులో నుంచి ఏటా తెలంగాణకు 200 మెగావాట్లు సరఫరా చేస్తారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.2.57 కే కిలోవాట్ అవర్ విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. తద్వారా రాబోయే 25 ఏండ్లలో ట్రాన్స్ కోకు రూ.2 వేల కోట్లు ఆదా అవుతుందని వెల్లడించారు. ప్రాజెక్టుకు సోలార్ ప్యానెల్లతో పాటు సంబంధిత పరికరాలను తెలంగాణ మారెట్ నుంచే కొంటారని చెప్పారు. దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా ఎన్ఎల్‌సీతో విద్యుత్తు కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకోవాలని సూచించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

– అప్రమిత కాల్స్, మెసేజ్ల పట్ల జాగ్రత్తగా ఉండండి

– జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు

అక్షర విజేత, చిత్తూరు బ్యూరోజిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు సూచించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా సైబర్ మిత్ర నెంబర్ 9121211100 సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న నిస్సహాయుల ఆప్తమిత్ర..సైబర్ నేరాలు అనేవి సమాజంలో వేగంగా విస్తరిస్తున్న విపత్తుగా మారాయి. సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచుకుంటు న్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఇమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలామందిని వలలో వేసుకుంటున్నాయి.ముఖ్యంగా, అసమర్థులైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచుకోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తాయి. అందువల్ల ప్రజలు తమ డేటాను సురక్షితంగా ఉంచుకోవడం, మోసపూరిత మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కి సమాధానం ఇవ్వకుండా ఉండడం, ఆన్‌లైన్ లావాదేవీల్లో జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. అసలు అనుమానం రాకుండా వచ్చిన కాల్స్‌కి, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వకుండా ఉండటం మంచిది. మీ వ్యక్తిగత వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. ఒకే ఒక్క క్లిక్ మీ డేటాను అపహరించగలదు.



ఇమెయిల్, ఎస్ఎంఎస్, సోషల్ మీడియాలో వచ్చిన అనుమానాస్పద లింక్స్‌ను క్లిక్ చేయకండి. మీ పర్సనల్ డేటాను దొంగాలిస్తారు.లి మీ పాస్‌వర్డ్‌లు భద్రంగా ఉంచుకోండి. వాటిని ఎవరితోనూ పంచుకోవద్దు. ఎప్పటికప్పుడు మీ పాస్‌వర్డ్‌లను మారుస్తూ ఉండండి. జిల్లాలోని రాళ్లబుదుగూరు మండలంలో ఈ నెల 26వ తేదీన సైబర్ మోసగాళ్ళు ఒక మహిళకు మీషో(%వీవవంష్త్రశీ%) పేరుతో స్క్రాచ్ కార్డు పంపి ఫోన్ చేసి మీరు లక్కీ డ్రాలో 15 లక్షలు గెలిచారు, అది మీ అకౌంట్ లోకి రావాలంటే అందుకు గాను %+ూ% కట్టాలని ఆమె వద్ద నుండి కొన్ని దఫాలుగా సుమారు 8 లక్షల వరకు దోచేశారు. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే మౌనం వీడి జిల్లా పోలీస్ వాట్సప్ప్ నెంబర్ 9440900005 కు గాని, సైబర్ మిత్ర 9121211100, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, సైబర్ క్రైమ్ పోర్టల్ %ష్ష్ష.ఎఎవతీఎతీఅఎవ.ష్త్రశీఙ.ఱఅ% లేదా జిల్లా పోలీసు కార్యాలయం, ప్రశాంత్ నగర్, చిత్తూరు నందు పని చేస్తున్న సైబర్ సెల్ కు గాని నేరుగా వచ్చి ఫిర్యాదు చెయ్యవచ్చు అని జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# గాంధారీ మండల కేంద్రంలో నిర్మించబోయే స్టేడియం కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎల్లారెడ్డి ఏమ్మెల్యే మదన్ మోహన్

అక్షర విజేత నిజాంసాగర్కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట నెరవేర్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ గాంధారి మండల%శీ%లో యువత ఏమ్మెల్యే మదన్ మోహన్ తాను గెలిస్తే మండల యువత కొరకు స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇచ్చిన హామీ మేరకు ఏమ్మెల్యే మదన్ మోహన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి గాంధారీ మండల కేంద్రంలో మినీ స్టేడియం మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధారి మండల కేంద్రంలో నూతనంగా మంజూరు అయిన స్పోర్ట్స్ స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించడానికి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ట్రాక్టర్ లో వెళ్లిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఈ సందర్భంగా ఏమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ముందుగా సీఎం రేవంత్ రెడ్డి కి 5 కోట్ల నిధులతో మినీ స్టేడియం మంజూరు చేసినందుకు గాంధారీ మండల యువత తరఫున కృతజ్ఞతలు తెలిపారు గాంధారీ మండల యువతలో క్రీడా నైపుణ్యాలు చాలా ఉన్నాయి అని తెలిపారు. ముందు నుండి గాంధారీ మండల యువతి యువకులు రాష్ట్ర మరియు నేషనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటూ వస్తున్నారు అని అన్నారు యువతకి అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనే అవకాశాలు కలిపోయడానికి వారి నైపుణ్యాన్ని పెంచడానికి మినీ స్టేడియం ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఏమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# పాఠశాలలను తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ఎన్ రామ్ చందర్

అక్షర విజేత నిజాంసాగర్కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో గల ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియం. మరియు ప్రాథమిక పాఠశాల నిజాంసాగర్ క్యాంప్ పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రామచందర్ మంగళవారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రగతిని తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు నమోదు పరిశీలించడం జరిగింది. బేస్ లైన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలను మరియు మార్కుల నమోదు ప్రక్రియను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగింది .విద్యార్థుల హాజరును డీఎస్సీ ఎఫ్ ఆర్ ఎస్ ఆన్లైన్లో రోజు ఉదయం 9:30 లోపు పొందుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి వ్యక్తిగత శుభ్రత పై వారికి పలు సూచనలు చేయడం జరిగింది .అనంతరం పాఠశాలలోని బియ్యం నిల్వలను రిజిస్టర్ లో ఉన్న విధంగా ఉన్నావా లేవని సరి చూడడం జరిగింది. అనంతరం విద్యార్థుల యొక్క ప్రగతిని తరగతి వారీగా పరిశీలించారు .ఈ కార్యక్రమంలో సిఆర్పి బి.శ్రీధర్ కుమార్, పి.నర్సింలు ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లాయక్ ఉన్నిసా బేగం, యాస్మిన్ బేగం ప్రాథమిక పాఠశాల నిజాంసాగర్ క్యాంప్ ప్రధానోపాధ్యాయులు రాజు,బాలరాజు పాల్గొన్నారు.



# డెంగీ వ్యాధిగ్రస్తున్ని పరామర్శించిన ప్రోగ్రాం అధికారి తుకారం రాథోడ్

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను నియంత్రణలో భాగంగా అర్సపల్లి ప్రాంతానికి చెందిన మహమ్మద్ అలీ అనే డెంగ్యూ వ్యాధిగ్రస్తుడిని నిజామాబాద్ పట్టణంలోని ప్రగతి ఆసుపత్రిలో జిల్లా కీటక జనత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై



అందిస్తున్న చికిత్సపై తెలుసుకొని పరామర్శించడం జరిగి%శీ%దన్నారు. జిల్లాలో డెంగ్యూ నియంత్రణతో అనేక రకాల చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు.

# విద్యార్థిని, విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేత




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని కుక్కునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న, టి.హరి చరణ్, సోదరులు జీఎస్టీ సెంటర్ ఎక్సైజ్ అధికారి అనుసూరి వసంత సాయి, ఆయన సతీమణి స్టేట్ బ్యాంక్ అధికారిణి మౌనిక లు సంయుక్తంగా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ లను, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల, తాజా మాజీ గ్రామ సర్పంచ్ శ్రీరామ్ విజయ లింబాద్రి, మాజీ వైస్ ఎంపీపీ భోజపల్లి సురేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పడాల రాజశేఖర్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దాసరి వనిత, తెలుగు పండితులు పతాని గంగాధర్, ఉపాధ్యాయుల బృందం సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యాశాఖ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు టి.హరిచరణ్, ఉపాధ్యాయుల బృందం సభ్యులు సైతం మాట్లాడుతూ 20వేల రూపాయల విలువగల స్టీల్ బాటిల్లను విద్యార్థిని విద్యార్థులకు, జీఎస్టీ సెంటర్ ఎక్సైజ్ అధికారి ఆయన సతీమణి స్టేట్ బ్యాంక్ అధికారిణి మౌనికలు సంయుక్తంగా విద్యార్థులకు బాటిల్లు అందజేయడం పట్ల అభినందనలు తెలియజేశారు.

# మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్, శెట్ పల్లి గ్రామంలో మదర్ తెరిస్సా 114వ జయంతి వేడుకలను కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళా మణులు, యువతులు, యువకులు, ప్రతి ఒక్కరూ మదర్ తెరీస్సా చేసిన దేశవ్యాప్తంగా, ప్రేమ భావంతో, శాంతి సహనంతో, దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా సేవలందించిన ప్రేమకు ప్రతిరూపం మదర్ తెరిస్సా అని వారు కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమె అడుగుజాడల్లో నడుస్తూ ప్రేమ భావంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, పాఠశాలల్లో రోగులకు, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కరుణ ట్రస్ట్ నిర్వాహకులు చైర్మన్ తుమ్మల మహేష్ కుమార్, సభ్యులు గురజాల నరసారెడ్డి, తుమ్మల రాజ్ కుమార్, కిషోర్, తాడురి నరసయ్య పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డ దొంగలు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన బాల్కొండ గ్రామంలో గల నెహ్రూనగర్ లో నివాసముంటున్న దుర్గం వనజ మంగళవారం ఉదయం పిల్లలను స్కూల్ లో దింపేందుకు పాఠశాలకు వెళ్లింది. తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో బైక్ పై



వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు చైన్ స్నాచర్లు, ఆమె మెడలో గల తులంన్నర బంగారు గొలుసును లాక్కొని పారిపోయినట్లు బాధితురాలు పేర్కొంది. ఈ చైన్ స్నాచింగ్ విషయమై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఇంటర్ విద్యాధికారి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలను మంగళవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలలో అడ్మిషన్ ల ప్రక్రియ, ఆన్ లైన్ నమోదు, విద్యార్థుల ఫోటోలు, సంతకాలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రెండు కళాశాలలో అడ్మిషన్లు అకడమిక్ పై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించారు. కళాశాలలలో మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను పరిరక్షించాలని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల విద్యార్థులు అభ్యసిస్తున్నందున వారి అభ్యున్నతికి కృషి చేయాలని ప్రిన్సిపాల్, అధ్యాపకులను ఆదేశించారు. అలాగే కళాశాలలలో విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి, విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యా బోధన జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు విజయేందర్ రెడ్డి, నుస్రత్ జహాన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహిస్తాం

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ఏర్గట్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలను, గ్రామంలో యువకులు, ఇతర కుల సంఘాల సభ్యులు గణేష్ ఉత్సవాల సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన, గణేష్ ఉత్సవ నవరాత్రుల వేడుకలను పోలీసుల ఆదేశాల మేరకు భక్తిశ్రద్ధలతో, ప్రత్యేక పూజలతో, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, శాంతియుతంగా గణేష్ ఉత్సవ పండుగ వేడుకలను నిర్వహిస్తామని ఏర్గట్ల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కారు పాకాల నరసయ్య, కోశాధికారి సోమ లింగారెడ్డి, ఉపాధ్యక్షులు చేపూరి సుమన్ లు నూతనంగా ఏర్గట్ల మండలానికి విచ్చేసిన ఎస్ఐ బి.రాముకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వివరించారు. ఎర్గట్ల మండల పోలీస్ స్టేషన్ లో నూతనంగా వచ్చిన ఎస్సై బి.రాము గ్రామస్తులతో, మండలంలోని ఆయా గ్రామాల ప్రజలతో, యువజన సంఘాలతో, గణేష్ ఉత్సవ వేడుకలను నిర్వహించే నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ విగ్రహాలను నిర్వహించే నిర్వాహకులు, జిల్లా సీపీ కాల్మేశ్వర్ ఆదేశాల మేరకు తోటి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గణేష్ ఉత్సవ వేడుకలను నిర్వహించుకోవాలని, డీజే లు ఏర్పాటు చేయవద్దని,



డీజేల ఏర్పాటు చేసుకునేవారు డివిజన్, జిల్లా స్థాయి అధికారుల అనుమతి పొంది ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత డీజే లను వినియోగించవద్దని, దీంతో తోటి ప్రజలు నిద్ర లేకుండా ఇబ్బందులు గురవుతారని ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఏర్గట్ల గ్రామబివృద్ధి కమిటీ సభ్యులు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి.రాము కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. పోలీస్ ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవ వేడుకలను శాంతియుతంగా జరిగేల పోలీసులకు సహకరిస్తామని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్సై కు తెలియజేశారు. గ్రామం కమిటీ నిర్ణయం పట్ల ఎస్ఐ ఎర్గట్ల గ్రామభివృద్ధి కమిటీ సభ్యులను ఎస్సై అభినందించారు.

# సెప్టెంబర్ 7 నుంచి వరసిద్ధిని బ్రహ్మోత్సవాలు

- 21 రోజులపాటు కన్నుల పండుగగా ఉత్సవాలు

- సెప్టెంబర్ 14 వ తేదీన రథోత్సవం

**అక్షర విజేత , చిత్తూరు బ్యూరో** చిత్తూరు జిల్లా కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 27వ తేదీ వరకు కన్నుల పండుగగా నిర్వహించ ఉన్నట్లు ఆలయ ఈవో వాణి తెలియజేశారు. ఈ సందర్భంగా వాహన సేవల వివరాలను ఆమె తెలియజేస్తూ సెప్టెంబర్ 7వ తేదీన వినాయక చవితి, పుష్పకావళ్లు, రాత్రి గ్రామోత్సవం 8వ తేదీన ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం, 9వ తేదీన పగలు నెమలి వాహనం, రాత్రి బంగారు నెమలి వాహనం, 10 వ తేదీన మూషిక వాహనం, 11వ తేదీన పగలు చిన్న శేష వాహనం, రాత్రి పెద్దశేష వాహనం, 12వ తేదీన పగలు చిలుక వాహనం, రాత్రి వృషభ వాహనం, 13వ తేదీన గజ వాహనం, 14వ తేదీన రథోత్సవం, 15వ తేదీన తిరు కళ్యాణం, అశ్వ వాహనం, 16వ తేదీన ధ్వజ అవరోహణం, వడఏత్తు ఉత్సవం , ఏకాంతసేవ ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. అలాగే ప్రత్యేక ఉత్సవాలు 17వ తేదీన అధికార నంది వాహనం, 18వ తేదీన



రావణబ్రహ్మ వాహనం, 19వ తేదీన యాలి వాహనం, 20వ తేదీన విమానోత్సవం, 21వ తేదీన పుష్ప పల్లకి, 22వ తేదీన కామధేను వాహనం , 23వ తేదీన సూర్యప్రభ వాహనం, 24వ తేదీన చంద్రప్రభ వాహనం, 25వ తేదీన కల్పవృక్ష వాహనం, 26న పూలంగి సేవ, 27న తెప్పోత్సవ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగింపు ఉంటాయని తెలియజేశారు.

తిరుపతి ,చిత్తూరులో నుంచి ప్రత్యేక బస్సులు...

హైదరాబాదు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు తిరుపతి చిత్తూరు ల నుంచి ప్రత్యేక బస్సు సర్వీస్ లను నడపనున్నట్లు అధికారులు తెలియజేశారు. హైదరాబాద్ నుంచి రైల్లో వచ్చే వారికి వెంకటాద్రి ఎక్స్ప్రెస్ చిత్తూరు వరకు అందుబాటులో ఉంటుంది.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

- చిగురుమామిడి ఎస్ఐ బి రాజేష్

**అక్షర విజేత:చిగురుమామిడి:**వినాయక చవితి వేడుకలకు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని చిగురుమామిడి ఎస్ఐ బి రాజేష్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.మండలంలో చవితి పండుగ సందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్ఠ, మండపాలను ఏర్పాటు చేసే నిర్వహకులు కమిటీ వివరాలను అప్లికేషన్ ఫామ్ నింపి పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. అప్లై చేయని వారికి అనుమతులు ఇవ్వడం జరగదన్నారు. అప్లికేషన్లలో సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అగ్ని ప్రమాదాలు




జరగకుండా మండపాల యందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని. ఒక డ్రమ్ లో నీరును,2 బకెట్లలో ఇసుక నింపి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగే విధంగా డీజేలు వాడరాదన్నారు. మండపంలో ఒకటే స్పీకర్ బాక్స్ ను మాత్రమే పెట్టాలని.దానిలో భక్తి గీతాలను ప్లే చేయాలన్నారు.విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు, ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలగకుండా స్పీకర్ బాక్స్ లను వినియోగించుకోవాలన్నారు.

# సంతమల్లన్న స్వామిని దర్శించుకున్న వేల్పూర్ ఎస్సై

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగనాథ్



మంగళవారం వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో గల సంతమల్లన్న దేవాలయానికి నూతన ఎస్సై నాగనాథ్ వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి దైవ దర్శనం చేసుకున్నారు. దేవాలయం వద్ద సంతమల్లన్న జాతరను పురస్కరించుకొని కొందరు యువకులు, గ్రామస్తులు దీక్షలు చేపట్టారు. సంతమల్లన్న ఆలయం వద్ద దీక్షలు చేపట్టిన దీక్ష పరులు, బాల పుణ్యా రాజు, జక్కుల మహేష్, పలువురు దీక్షాపరులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు నూతన ఎస్సై ను పరిచయం చేసుకుని దైవ శుభాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై నాగనాథ్ సంతమల్లన్న స్వామి వారి చరిత్రను, జాతర విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

# నిషేధిత ఆన్లైన్ మట్కా ఆడుతున్న వ్యక్తి అరెస్ట్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలో నిషేధిత ఆన్లైన్లో మట్కాఆడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. స్థానిక నౌగాం బస్తీలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా %ాఖ%.ఆజిల్ అనే వ్యక్తి ఆన్లైన్ మట్కా ఆడుతూ పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి రూ.2వేల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీన పరచుకుని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

# సీఎం సహాయ నిధి కొండంత అండ

బీఆర్ఎస్ నేత సందీప్ రెడ్డి



**అక్షర విజేత, కొమురవెల్లి:** సీఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ నేత చేతిరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రానికి చెందిన తుంగ శివాజీకి గత కొంతకాలం క్రితం కిడ్నీ ఆపరేషన్ కాగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా 60 వేల రూపాయలు మంజూరయ్యాయి. అట్టి చెక్కును మంగళవారం రోజు సందీప్ రెడ్డి చేతుల మీదుగా శివాజీకి అందజేశారు.

## దళితులకు గుడిలోకి ప్రవేశం లేదన్న వారిపై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో దళితులకు గుడిలోకి ప్రవేశం లేదంటూ వెలివేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకొని రిమాండ్ పంపాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కిలి బాలకిషన్ డిమాండ్ చేశారు. కొమురవెల్లిమండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ లో ఈ నెల 21 నుండి 25 వరకు దుర్గమ్మకు బోనాలు బ్రహ్మోత్సవాలు గ్రామంలోని జరపడం జరిగింది తేదీ 24 శనివారం సాయంత్రం 5 గంటలకు గ్రామానికి చెందిన గొల్లపల్లి కిషన్ గౌడ్, పుట్ట సత్తయ్య, శేరి వెంకటయ్య, బచ్చల సురేష్, తుమ్మల సత్తయ్య అనే వ్యక్తులు మాదిగోళ్ళు దళితులు మీరు గుడిలోకి వస్తారా అంటూ నానా బూతులు తిడుతూ మీ గుడిలోకి రావద్దు కొబ్బరికాయలు కొట్టొద్దు గుడి మెట్ల కూడా తాగొద్దంటూ నానా బూతులు తిట్టిన వీరిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ పంపవలసిందిగా కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది. ఇలాంటి ఘటనలు జిల్లాలోని వారంలో ఏదో ఒక గ్రామంలో వివక్షత జరుగుతున్నది ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు ప్రతినెల 30వ తారీఖున పౌర హక్కుల దినం జరపాలని ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కర్రల్లో ఎల్లయ్య ఆరుట్ల రవీందర్ కాసాల రాజేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ మున్సిపాలిటీ లో అభివృద్ధి పనులు

**తుక్కుగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి వేగాంతం చేస్తాం చైర్మన్ మధుమోహన్**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో 6,00,000/- లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్డు పనులు ప్రారంభించిన చైర్మన్,ఆరు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు ప్రారంభించిన తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటే కార్ మధుమోహన్ గారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోద యాదగిరి రెడ్డి గారు బాకీ విలాస్, స్థానిక కాలనీ వాసులు గోనమోని కుమార్, గోన మౌని రాజుగారు నక్క యాదయ్య,తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తుక్కుగూడ మున్సిపాలిటీ వ్యాప్తంగా టెండర్లు పని పూర్తి చేసుకుని ఉన్న అభివృద్ధి పనులను వెంబడే ప్రారంభించాలని సంబంధిత కాంట్రాక్టర్లకు తెలిపారు



# కన్నుల పండుగగా వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు

- బ్రహ్మోత్సవాల సమయంలో అన్ని శాఖల ద్వారా పటిష్ట భద్రత ఏర్పాటు
- దాదాపు 450 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు.. దొంగతనాలపై ప్రత్యేక నిఘా
- సెప్టెంబర్ 7 నుంచి 27 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు
- అన్న ప్రసాదాలు, దేవుని ప్రసాదాలు ఏర్పాట్లకు ప్రత్యేక సిబ్బంది
- ఆలయ అధికారులు, ఉభయ దారులు , అర్చక వేద పండితులు సమన్వయంతో పని చేయాలి - ఎమ్మెల్యే



**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో** సెప్టెంబర్ 07 నుండి 27 వరకు నిర్వహించనున్న కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కాణిపాకం ఆలయ పరిపాలన భవనం లోని సమావేశపు మందిరంలో లో పూతలపట్టు ఎంఎల్ఏ కె.మురళి మోహన్, ఎస్.పి మణికంఠ చందోలు, ఆలయ ఈ ఓ వాణి తో కలసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 07 న వినాయక చవితి నాడు ప్రారంభమై 21 రోజులు నిర్వహించడం జరుగుతుందని, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్,వైద్య ఆరోగ్యశాఖ ,పంచాయతీ రాజ్, ఏ పి ఎస్ ఆర్ టి సి, అగ్నిమాపక శాఖ, తదితర శాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లను సెప్టెంబర్ 02 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన సిబ్బంది ని కేటాయించడం జరుగుతుందన్నారు. కాణిపాకం వెళ్లే రోడ్డు మార్గాలు, స్వామి వారి రథం తిరిగే మార్గాలకు అవసరమైన మేర రిపేర్ లు చేసి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను, యాత్రికుల సౌకర్యార్థం ప్రాథమిక తాత్కాలిక వైద్యశాల ఏర్పాటు చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను, దేవస్థాన పరిసర ప్రాంతాలను, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డి పి ఓ ను ఆదేశించారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్ టి సి అధికారులను, ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అగ్నిమాపక శాఖ అధికారులను, కార్యక్రమ ఏర్పాట్లు, బ్రహ్మోత్సవ వివరాలను భక్తులకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్, అదనంగా జెనెరేటర్ లను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను, ఆలయాల పరిసరాలలో సి సి కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి శాంతిభద్రతల పర్యవేక్షించాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ...

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి స్వయంభువు అని, స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా తగు ఏర్పాట్లు చేయాలని, దైవ దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడు సంతృప్తిగా భగవంతుడి దర్శనం చేసుకుని వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అందరూ సమన్వయం తో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామన్నారు. తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తుల తాకిడికి అనుగుణంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలనన్నారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను,క్షేత్రం ప్రాముఖ్యత, విశిష్టతకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆలయ అర్చకులు, ప్రభుత్వ సిబ్బంది, ఉభయదారులు సమిష్టిగా, సాంప్రదయబద్ధంగా కార్యక్రమ నిర్వహణకు కంకణబద్ధులు కావాలని తెలిపారు. పదికాలాల పాటు భక్తుల గుండెల్లో నిలిచిపోయేలా బ్రహ్మోత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.

ఎస్ పి మాట్లాడుతూ... కాణిపాకం వచ్చే రోడ్డు మార్గంలో గుంతలు పూడ్చడం, అవసరమే ప్రదేశాలలో, మలుపుల వద్ద తాత్కాలికంగా లైట్ లు ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చున్నారు. యాత్రికుల రద్దీని బట్టి పార్కింగ్ కు సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుందన్నారు. సి సి కెమెరాల ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ జరుగుతుంద న్నారు. కమాండ్ కంట్రోల్ రూం లో టివి లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది తో సివిల్ డ్రెస్ లో నిరంతరంపర్యవేక్షిస్తామన్నారు. దాదాపుగా 450 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఈవో వాణి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సాయినాథ్, ఎక్సైజ్ శాఖ అధికారి ఆయిషా బేగం, ఏఈఓ లు రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి,ధనుంజయ్, హరి మాధవరెడ్డి ,కృష్ణారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉభయ దారుల సంఘం అధ్యక్షులు ఈశ్వర్ బాబు మాజీ చైర్మన్ మణి నాయుడు సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# బిజేపీ పట్టణ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**అక్షర విజేత సంగారెడ్డి**సదాశివపేట : భారతీయ జనతా పార్టీ సదాశివపేట పట్టణ శాఖ అధ్యక్షులు కే శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో బిజెపి సభ్యత్వ నమోదు-2024 కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు అలాగే పట్టణ బిజెపి ఇన్చార్జి రాజేశ్వరరావు దేశ్పాండే మాట్లాడుతూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి ఒక్క కార్యకర్త తన సొంత కార్యంల భావించి ప్రతి పోలింగ్ బూతులో 300 తగ్గకుండా సభ్యులను సభ్యత్వ నమోదు చేయించాలని అన్నారు. బీజేపీ మెంబర్షిప్ డ్రైవ్ 2024 సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయడం వల్ల పార్టీ బలోపేతమై వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి లాభం చేకూరుతుందని కావున ప్రతి ఒక్కరూ విధిగా సభ్యత్వ నమోదు ప్రక్రియను చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కూచిన సతీష్, ఊసన్న గారి శ్రీశైలం, బిజెపి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఎం శ్రీకాంత్ రాజ్ బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ధార రాజేష్ పట్టణ ఉపాధ్యక్షులు గొర్లిన్ల వీరేశం, అంతారం నర్సింలు, పట్టణ కార్యదర్శిభవాని ప్రసాద్ యాదవ్, జిల్లా మహిళా మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కావాలి అనిత, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు జి మహేష్ యాదవ్, పోలింగ్ భూత్ అధ్యక్షులు ఆకాష్, ఈ నర్సింలు, ప్రవీణ్ కుమార్, విక్రమ్ సాయి, సాకేత్ పాల్గొన్నారు.



# పి ఆర్ టి యు నుండి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**శాసనమండలి సభ్యులు కూరా రగోత్తం రెడ్డి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పాల్ రెడ్డి**

**అక్షర విజేత గజ్వేల్ :**మర్కుక్ మండల కేంద్రంలో కేజీబీపీ లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు గీత దేవి అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందిన గీతా దేవి కుటుంబానికి పిఆర్టియు సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు గౌరవ శాసలి మండలి సభ్యులు కూరారగోత్తం రెడ్డి,పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి అందజేశారు. అనంతరం గీతాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పుష్పాలు చల్లి నివాళులర్పించారు. కుటుంబ



సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారిని ఓదార్చి గీతా దేవి కుటుంబ సభ్యులైన వెంకటేష్ కి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు సంస్థ ఎల్లవేళల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తుంది అని ఉపాధ్యాయులతో గీతాదేవి కుటుంబ సభ్యులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి,మర్కుక్ మండల పిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారామ్ రెడ్డి రామకృష్ణారెడ్డి, తుమ్మ కుమార్ మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర రెడ్డి, రజిత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ,వారి ఉపాధ్యాయ బృందం మరియు సీనియర్ నాయకులు స్వాతి, శ్రీనివాస్ మోతీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

-ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తనిఖీ

-మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టంగా కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ విభాగాలను, ఫీవర్ వార్డు, ఆపరేషన్ థియేటర్, శస్త్ర చికిత్స వార్డు, రక్త నిధి కేంద్రం, సెంట్రల్ ల్యాబ్, ఎలిసా టెస్ట్ సెంటర్, టీ.హబ్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు, వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు, డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటి వాటితో ఎంతమంది ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు తదితర వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ను అడిగి తెలుసుకున్నారు. రోగుల అవసరాలకు సరిపడా మందులు, ప్లాస్మా, ప్లేట్ లెట్ యూనిట్స్ అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా విభాగాల వారీగా అందిస్తున్న వైద్య సేవల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫీవర్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్యాసదుపాయల గురించి వాకబు చేశారు. బ్లడ్ సాంపిల్స్ సేకరించి, వాటిని పరీక్షించిన అనంతరం రోగులకు అందిస్తున్న రిపోర్టులు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆన్ లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఓ.పీ రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులను అప్రమత్తం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై వారికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్, డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో పేరుకుని జీజీహెచ్ లో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జీజీహెచ్ తో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సీహెచ్సీలు, పీహెచ్సీలలో ప్రత్యేకంగా ఫీవర్ వార్డులను నెలకొల్పి సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ సీజనల్ వ్యాధులకు సంబంధించిన రోగుల వివరాలను కూడా రోజువారీగా తెప్పించుకుని, వారికి అందిస్తున్న వైద్య సేవలను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులచే నిశితంగా పర్యవేక్షణ జరిపిస్తున్నామని కలెక్టర్ వివరించారు. అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్య చికిత్సలకు నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అన్ని రకాల అధునాతన వైద్య పరికరాలు, ఎలిసా టెస్టింగ్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ సెపరేషన్ వంటి యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు హితవు పలికారు. జీజీహెచ్ లో మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పోషకాహారం, పరిశుభ్రత తోనే

# సీజనల్ వ్యాధుల నియంత్రణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమన్ పల్లి పరిధిలోని అశోక్ ఫారం నందు గల మోపాల్ మండల కేజీబీవీ పాఠశాల యందు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించినట్లు తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆశిష్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారము, పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని చేతుల శుభ్రత ప్రతి విద్యార్థి ప్రతిరోజు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘనపూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, చికిత్స కన్నా నివారణ మిన్న, దోమల నియంత్రణ ద్వారా దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు, మొదలగు వ్యాధుల నియంత్రణతో పాటు ప్రజలందరూ దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ప్రజారోగ్యంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్య%శీ%, కుటుంబ ఆరోగ్య%శీ%, సామాజిక ఆరోగ్య%శీ%, ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రధానమైనవని, అదేవిధంగా సీజనల్ వ్యాధుల్లో ప్రధానంగా వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులుపై దృష్టి సారించాలని, కీటక జనిత వ్యాధులను నియంత్రణలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా ముఖ్యమైనవని, దోమల నియంత్రణకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, ప్లాస్టిక్, చెత్తా చెదారాన్ని తొలగించాలని, ఇంటి పరిసరాల్లో వాడి పారేసిన గ్లాసులు, కప్పులు, సీసాలు, బకెట్లు, పగిలిన కుండలు, పాత టైర్లు, మొదలగు వాటిలో నీరు నిల్వకుండా వాటిని తొలగించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో వాడేటువంటి కూలర్లు నీటి తొట్టిలు, సంపులు, ప్రతి శుక్రవారం (ఫ్రైడే డ్రైడే) శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగీ దోమలు అందులో పెరిగి ఇళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. డొమెస్టిక్, పెరి డొమెస్టిక్ నీటి నిల్వలను తొలగిస్తూ యాంటీ లార్వల్ స్ప్రే చేయాలని, దోమతెరలను వాడుతూ మెశ్చు కిటికీలకు అమర్చుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు ప్రతి ఇంటి వద్ద నీటి నిల్వలను తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు దోమల నియంత్రణ జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రజలందరూ వైద్య సిబ్బందికి, ఆశాలు, ఏఎన్ఎం లకు సహకరిస్తూ సీజన్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నియంత్రించాలని, అదేవిధంగా నీటి కాలుష్యం జరగకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, ఐఎస్ఐ మార్క్ కలిగిన వాటర్ ప్లాంట్ల నీటినే వాడి, డయేరియా, కలరా, అతిసారా, టైఫాయిడ్, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టిన వారం అవుతామని తెలియజేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా కలిసితమైన ఆహారం, కలుషితమైన నీరు, ఈగలు, దోమల ద్వారా కలిసితమైన చేతి వేళ్ల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా డయేరియా అతీసారా, టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా అంటు వ్యాధులు, జీవనశైలి వ్యాధులు, పోషకాహారము, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ అఖిల్, ఆరోగ్య పర్యవేక్షకుడు మధుకర్, ఏఎన్ఎం శివలీల తోపాటు ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి,

గూడు చెదిరిన ఇల్లాలికి అపన్నహస్తం

హర్షం వ్యక్తం చేసిన రావిర్యాల కాంగ్రెస్ నేతలు



**అక్షర విజేత మహేశ్వరం** దాతృత్వంలో దశాబ్దాలుగా చేయూత అందిస్తూ... కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా పిల్లలకు విద్యా వికాసం, నిరుద్యోగులకు ఉపాధి, పేదలకు అపన్నహస్తం అందించే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మరోసారి మానవత్వం చాటుకున్నారు. మూడు నెలల క్రితం విద్యుత్ ఘాతంతో ఇల్లు పూర్తిగా దహనమైన తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల గ్రామానికి చెందిన దార ఆగమయ్య, గిరిజ దంపతులకు ప్రభుత్వ సహాయం రూ. 95 వేలు ఇప్పించారు. అంతేకాకుండా తన కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా ఇద్దరు పిల్లలకు చదువు, కుటుంబానికి ఏళ్లవేళ్లలా అండగా ఉంటామని... ఉండాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో రావిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోధ పాండురంగారెడ్డి, మునగంటి రాజు, కోటగళ్ల రాజ్ కుమార్, మునగంటి రాజు, బాలరాజు సహా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అంతకు ముందు మల్లాపూర్ కు చెందిన వై.సత్యమ్మకు అంగన్వాడీ నుంచి అపాయింట్మెంట్ ఒజీతం వచ్చే వరకు కేఎల్ఆర్, ట్రస్టు ద్వారా నెలకు రూ 7,800 ఇవ్వాలని తన పర్సనల్ సెక్రటరీ (పీస్ ) ను ఆదేశించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

# ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టులో బెయిల్ మంజూరు కావాలని ప్రత్యేక పూజలు

- పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు



అక్షర విజేత గజ్వేల్:బిఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టులో ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో భాగంగా బెయిల్ మంజూరు కావాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతల సమక్షంలో వరదరాజ్ పూర్ గ్రామంలో ఉన్నటువంటి వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్ రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి లోని అంబేద్కర్ విగ్రహం నుండి వరదరాజ్ పూర్ వీరాంజనేయ స్వామి గుడి వరకు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకున్నామని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో తప్పకుండా బెయిల్ మంజూరు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గులాబీ సైనికులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలోతాజా మాజీ ఎంపీటీసీ తుమ్మ కృష్ణ,వరదరాజ పూర్ తాజా మాజీ సర్పంచ్ అప్పల ప్రవీణ్,ఎర్రవల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ కనకయ్య,గీసు మల్లేశం,బలింపుర్ యాదగిరి, కరుణాకర్,ఆంజనేయులు, కనకయ్య,బాబు, పరశురాములు,బాల్ నర్సు, వెంకటేశ్,నరసింహులు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిలిమ్స్ లో సత్తా చాటిన గడ్డమిది.జయకృష్ణ





**అక్షర విజేత మహేశ్వరం** తుమ్మలూరు గ్రామ యువకెరటం గడ్డమిది.జయకృష్ణ, 2024 సంవత్సరానికి యూపీఎస్సీ ప్రిలిమ్ ఎగ్జామ్ రాసి ఉత్తమ ప్రతిభ కనబరిచి మన తెలంగాణ రాష్ట్రం నుండి సెలెక్ట్ అయినా అతి కొద్దిమందిలో తుమ్మలూరు గ్రామానికి చెందిన జయ కృష్ణ కూడా ఉండటం నిజంగా గర్వించదగ్గ విషయం.మన తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా భారత దేశం మొత్తం నుండి 13.40 లక్షల మంది వరకు విద్యార్థులు యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ రాయగా అందులో నుండి కేవలం 14,625 మంది వరకు విద్యార్థులు క్వాలిఫై అవ్వడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రం నుండి కేవలం వందల మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులు అవ్వడం జరిగింది.



రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే అత్యునత, ప్రతిష్టాత్మకమైన ఎగ్జామ్ ఈ యూపీఎస్సీ సివిల్స్ ఎగ్జామ్. అలాంటి అత్యున్నతమైన ఎగ్జామ్ లో మహేశ్వరం మండలంలోని, తుమ్మలూరు గ్రామానికి చెందిన జయ కృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరచి నేటి గ్రామీణ యువతకి ఆదర్శంగా నిలిచాడు, తుమ్మలూరు గ్రామ వాస్తవ్యుడు గడ్డమిది.నారాయణ మనవడు, గడ్డమిది.యాదయ్య కుమారుడు అయినటువంటి గడ్డమిది.జయకృష్ణ గ్రామంలోని ఎంతోమంది యువతకి స్ఫూర్తి దాయకంగా నిలిచాడు.జయకృష్ణ తల్లితండ్రులు పూర్తిగా నిరక్ష్యరాస్యులు, రోజు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూన్నా కుటుంబంలో పుట్టిన జయకృష్ణ... కష్టపడి చదువుతూ, పట్టుదలతో ఉన్నత లక్ష్యలతో ముందుకు సాగుతున్నాడు.తెలంగాణ రాష్ట్రం నుండి ఈ యూపీ ఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, మెయిన్ ఎగ్జామ్స్ కి ప్రేపరేషన్ కోసం ప్రోత్సాహకంగా ఉండేలాగా తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థ ఒక సామజిక బాధ్యతగా ఆర్థిక సహాయం చేయటం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పేరుతో లక్ష రూపాయల చెక్కులని విజేతలకు అందజేయడం జరిగింది.

తుమ్మలూరు వాసి జయకృష్ణ కూడా సీఎం రేవంత్ రెడ్డి,చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కుని అందుకోవడం జరిగింది.

సామజిక సేవలో జయకృష్ణ..

తుమ్మలూరు గ్రామంలోని విద్యార్థులు, యువత బాగా చదివి మంచి ఉన్నత స్థానాలకి ఎదగాలని, గ్రామ యువకుడు కటికల.యాదగిరి చేస్తున్న వివిధ సామజిక సేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, విద్యార్థులని మోటివేట్ చేయటంలో కూడా జయకృష్ణ ముందుండి సహకరిస్తూ తన జ్ఞానాన్ని విద్యార్థులతో పంచుకోవటం జరిగిందన్నారు.జయకృష్ణ ఐఏఎస్ ఆఫీసర్ అవ్వడానికి ఇంకా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడని, యూపీఎస్సీ ఫైనల్ ఎగ్జామ్ లో కూడా గ్రామంలోని అందరి ఆశీస్సులు, అభినందనలతో పాటు ఆ భగవంతుడు ఆశీర్వదాలు కూడా పొందుతూ మంచి ప్రతిభ కనబరుస్తూ తుమ్మలూరు గ్రామం నుండి మొట్టమొదటి కలెక్టర్ గా ఎంపిక అవుతాడని తుమ్మలూరు వాసులు అశభావం వ్యక్తం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కటికెల.యాదగిరి, రాజమోని.శ్రీశైలం, లింగారెడ్డి, చోటు, కార్తీక్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి మరియు ఇతర గ్రామ యువకులు పాల్గొన్నారు.

# తపాస్పల్లి రిజర్వాయర్లో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన కొమ్మూరి ప్రతాపరెడ్డి

**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమరవెల్లి మండలంలోని తపస్పల్లి రిజర్వాయర్ లోకి గోదావరి జలాలను విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను గతంలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జి, జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇరిగేషన్ అధికారులను నీటిని విడుదల చేయాలని మంగళవారం రోజున కోరడం జరిగింది. వారు కోరిన విధంగా గత మూడు రోజుల క్రితం తపాస్పల్లి రిజర్వాయర్లోకి గోదావరి నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు రిజర్వాయర్లో గంగమ్మ తల్లికి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉండాలని చేర్యాల కొమరవెల్లి మండలాల రైతాంగానికి సాగునీటిని అందించే సదుద్దేశంతో రిజర్వాయర్లోకి నీటిని విడుదల చేయించడం జరిగిందని, గతంలో ఈ రిజర్వాయర్ ను స్వయంగా నేను ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేసి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇక్కడ ప్రాంతానికి రిజర్వాయర్లు మంజూరు చేయించడం జరిగిందని దాని ద్వారా ఇక్కడ ప్రాంత రైతులకు సాగునీటి సమస్య తీరిందని, గత పది సంవత్సరాలలో పరిపాలించినటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వం మన నీటిని సిద్దిపేట ప్రాంతానికి తరలించకపోవాలని ప్రయత్నం చేస్తే అడ్డుకోవడం కూడా జరిగిందని వారు తెలియజేశారు. ఇప్పటి కూడా ఇక్కడ నీళ్లను సిద్దిపేటకు తరలించకపోతే చూస్తూ ఊరుకోమని కచ్చితంగా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన ఆరు హామీలను సంపూర్ణంగా అమలు చేస్తుందని ఈ మధ్యకాలంలో రైతులకు పంట రుణమాఫీ చేసి రైతులకు ఎంతో తోడ్పాటును అందించిందని రైతాంగమంతా నేడు ఆనందంగా ఉన్నారని వారు తెలిపారు, అదేవిధంగా సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కానీ రైతులకు కూడా అధికారులు పరిశీలించి వాటిని కూడా రుణమాఫీ చేస్తున్నారని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని తెలియజేశారు, జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం నేను కట్టుబడి ఉన్నానని ప్రజల మధ్యలో ఉండి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ నిత్యం ప్రజా సేవకి అంకితమై ఉంటారని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని వారు తెలియజేశారు ప్రజలకు ఏ సమస్య ఉన్న ముందుండి పరిష్కారం చేస్తానని వారు తెలిపారు.



రోడ్డుప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి

ఇటీవల రాజీవ్ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గురువన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అంద వీరేశం కుటుంబాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరేశం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పార్టీ కోసం వీరేశం ఎంతో కృషి చేశారని క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమని వారు సంతాపం తెలియజేశారు కుటుంబ సభ్యులకు వారి ఇద్దరి పిల్లల చదువులకు సహకరిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహాదేవని శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ మీరు కృష్ణ ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్, ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాయిత శ్రీనాథ్ రెడ్డి, ఓలాద్రి, అంజిరెడ్డి, మేరుగు శ్రీనివాస్, జంగని రవి, కంకణాల ప్రవీణ్, పంజాల మల్లేశం, ముత్యం అంజయ్య, చింతల రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు రేష్మ, ఏర్పుల రాజు, ఉప్పల వంశీకృష్ణ, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా మొక్కలు నాటడం అభినందనీయం

. . . ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్ గౌడ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని 58 డివిజన్ పరిధిలో దారు గల్లీలో మంగళవారం సాయంత్రం సామాజికవేత్త కాలనీవాసులు స్వచ్ఛందంగా మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అటవీ శాఖ రేంజ్ అధికారి సంజయ్ గౌడ్ , ట్రాఫిక్ ఏసిపి నారాయణ, ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ విజయ్ బాబులు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి సంజయ్ గౌడ్ మాట్లాడుతూ ఖాళీ ప్రాంతాల్లో కేవలం అటవీ శాఖ అధికారులు మాత్రమే మొక్కలు నాటాలని ప్రజల్లో ఒక అపోహ ఉందని, దారు గల్లీకి చెందిన కాలనీవాసులు మొక్కలను ఎవరైనా నాటొచ్చని నిరూపించడం అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం దోమలు నివారణ కోసం ప్రతి ఒక్కరూ తమ తమ ప్రదేశాలలో మొక్కలు నాటాలని, మొక్కలు నాటడానికి తమను అడిగితే మొక్కలను అందించడానికి కూడా సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కాలనీవాసులు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు హమీద్ బిన్ గనం ,నజర్ బీన్ సయ్యద్,యాసర్ బిన్ సయ్యద్,కాజీమ్ అలీఆయుబ్ ఖాన్ పాల్గొన్నారు.

# ఐదవ టౌన్ ఎస్సైగా గంగాధర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఐదవ టౌన్ ఎస్సై బదిలీపై వెళ్లడంతో, నూతన ఎస్సైగా గంగాధర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై వెంకట్రావు ఆరవ టౌన్ పీఎస్ కు బదిలీ కావడంతో, ఆర్మూర్ రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ ఐదవ టౌన్ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని, చోరీల నియంత్రణ, జూదం, పేకాట తదితర నియంత్రణపై ఉక్కుపాదం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించలని ఆయన కోరారు.




# చెరువులను కాపాడండి...

బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి

**అక్షర విజేత సంగారెడ్డి**సదాశివపేట : భారతీయ జనతా పార్టీ సదాశివపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలోని చెరువుల దురాక్రమణలు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చెరువుల ప్రవర్తన హైడ్రా ద్వారా పట్టణంలోని (ఎఫ్ టి ఎల్ ) భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానిక తహసిల్దారుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ పట్టణ అధ్యక్షులు కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు సతీష్ శ్రీశైలం మరియు శ్రీకాంత్ రాజ్, భవాని ప్రసాద్ యాదవ్, ధార రాజేష్, సాకేత్ మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మైత్రితోనే ఎమ్మెల్సీ కవితకు బెయిల్

**కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన నాటి వాస్తవాలను గుర్తు చేసిన కేఎల్ఆర్**

**భవిష్యత్తులో బీజేపీ బీఆర్ఎస్ కూటమిగా ఎన్నికల్లో పోటీ**

అక్షర విజేత మహేశ్వరంభవిష్యత్ లో బీజేపీ ంబీఆర్ఎస్



ఒక్కటిగా పోటీ చేసి కాంగ్రెస్ ను ఎదుర్కొనేందుకు సిద్ధం అవుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు కేఎల్ఆర్.వాళ్ల లిక్కర్ అవినీతిని సమర్థంగా వాధించే సమర్థత ఈడీ, సీబీఐకి బీజేపీ కేంద్ర సర్కారు ఇవ్వలేదన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు కిచ్చెన్నగారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని రాష్ట్రాల ప్రభూత్వాధినేతల అవినీతిపై ఎంక్వయిరీ జరుగుతుందని లక్ష్మారెడ్డి తెలిపారు.బీఆర్ఎస్ అవినీతిలో బీజేపీకి భాగస్వామ్యం ఉందని ఆరోపించారు కేఎల్ఆర్.

# అవినీతికి ఆస్కారం లేకుండా మంచి ప్రజా పరిపాలన...

**టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు. యనమల రామకృష్ణుడు**



అక్షర విజేత కోటనందూరు.అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు మంచి పరిపాలన అందించే యంత్రాంగాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలి సభాపక్ష నేత యనమల రామకృష్ణుడు అన్నారు. తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో కోటనందూరు మండల ముఖ్య నేతలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. వరుస సమావేశాలు నిర్వహిస్తున్న యనమల ఈరోజు కోటనందూరు మండల నాయకులతో సమావేశం అయ్యి దిశా,నిర్దేశం చేస్తూ తాండవ నది పరివాహక ప్రాంతాలలో గ్రోయిన్ల మరమత్తులు చేపట్టామని, సాగునీటి వనరులను వినియోగించుకునేలా పథకాలకు రూపకల్పన చేస్తామన్నారు. పోలీస్ స్టేషన్ నుండి కాకరాపల్లి వరకు రహదారి విస్తరణ, తాండవ పరివాహక ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి పరచాలని ఆయన అభిలాషించారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు, పార్టీ సీనియర్ నాయకులు పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, గొర్లి అచ్చియ్య నాయుడు, అంకంరెడ్డి రమేష్, మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, కాకరాపల్లి సర్పంచ్ బంటుపల్లి వెంకటేశ్వరరావు, మదర్ విద్యాసంస్థల చైర్మన్ పెనుమిచ్చు నాగేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ షేక్ నవాబ్ జాని, పోతల సూరిబాబు, ఎర్రా సత్యనారాయణ, భీమిరెడ్డి అప్పలనాయుడు, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకట కృష్ణారావు, అంకంరెడ్డి బుల్లిబాబు, రుత్తల శ్రీనివాస్, సామినీడి కృష్ణార్జునుడు, అచ్యుతరామరాజు, చిటికెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



అక్షర విజేత, నారాయణఖేడ్: నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారంగౌరవ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి కూతురు గౌరవ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారికి లిక్కర్ స్కాం అని కుట్ర కోణంతో పెట్టిన కేసులో దాదాపు 166 రోజులపాటు తీహార్ జైల్లో గడిపి ఏ ఆధారాలు లేకుండా రాజకీయ ప్రేరణతో పెట్టిన కేసులో ఈరోజు సుప్రీంకోర్టు కవిత నిర్దోషి అని బెయిల్ ఇచ్చిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బిఆర్ఎస్ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంబదాస్, లయక్, గోపాల్, ఉబెడ్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, నరసింహులు యాదవ్, కురుమ సంఘం తాలూకా ఉప అధ్యక్షులు మల్గొండ,%జ్ఝుఎం% చైర్మన్ సంగారెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, సంతోష్ కుమార్ ముదిరాజ్, తాజా మాజీ సర్పంచులు రాజు, దత్తు, నాయకులు సిద్దు, శివ, అబ్బు పటేల్, శ్రీనివాస్, చంద్రకాంత్, శంకర్ నాయక్, సాయి యాదవ్, సర్దార్ నాయక్, సలీం, దత్తు, శ్రీకాంత్, లక్ష్మణ్ నాయక్, నర్సింలు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దేవాలయ భూములను కాపాడుకుందాం అందెల

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గ ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్లోని కీల మైసమ్మ దేవాలయం వెనక భాగం లో ఉన్నటువంటి ఆలయ స్థలాన్ని మోటర్ గ్యారేజ్ గోదాం నిర్వహణకు ఈనెల 27న ఈరోజు వేలం నిర్వహించబడుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు...సుమారు 1000 గజాల కాలి స్థలంలో ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి మూడేళ్ల పరిమిత కాలం వ్యాపారం నిర్వహించడానికి లీజుకు ఇవ్వడానికి వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న స్థానిక బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ ఏఈఓ మురళీకృష్ణ,కి వేలం నిర్ణయించవద్దు అని కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ బజార్ యాదవ్ తిరుపతయ్య తో కలసి అధికారులను కోరడం జరిగింది. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి ఇట్టి వేలాన్ని రద్దు చేయడం జరిగింది. ఈ యొక్క మందిరానికి మంజూరైన డబ్బులతో ప్రహరీ గోడను నిర్మించాలని తెలిపారు దిరేజ్ రెడ్డి, రాత్రి సమయంలో యువకులు ప్రహరీ గోడ లేకపోవడంతో ఆలయం చుట్టూ మద్యం సీసాలతో ఖాళీ స్థల ప్రాంగణంలో వస్తున్నారని అన్నారు కావున ఈ ఆలయ కాళీ స్థలాన్ని చుట్టూ వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు ముంత రాములు యాదవ్, బాణాల ప్రవీణ్ కుమార్, సిద్దు ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, వెంకట్ రెడ్డి, రవి, కిరణ్, పరమేష్, బడంగ్పేట్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాల్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా

# వినాయక చవితి నిర్వహించుకోవాలి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్ పల్లి, భీంగల్, మెండోరా, బాల్కొండ, వేల్పూర్, ముప్కాల్ మండల కేంద్రాల్లో గల ఆయా పోలీస్ స్టేషన్ లో ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ లు భూపల్లి విక్రమ్, నాగనాథ్, రజినీకాంత్, నవీన్, పలువురు ఎస్సైలు ఆయా మండల కేంద్రాల్లోని, ఆయా మండలాలలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి పండుగను నిర్వహించే నిర్వాహకులతో, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో, వివిధ కుల సంఘాల పెద్దలతో, వినాయక చవితి పండుగ నిర్వాహకులతో ఆయా పోలీస్ స్టేషన్ లో ఎస్సైలు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను నిర్వాహకులు కులాల మతాలకతీతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల వద్ద విద్యుత్ దీపాల కోసమై విద్యుత్ అధికారులను సంప్రదించి అనుమతి తీసుకొని విద్యుత్ ఉపయోగించుకోవాలన్నారు. వినాయక చవితి విగ్రహాల వద్ద పూజలు చేసేందుకు వచ్చే భక్తులకు కరెంటు తీగలు అడ్డంగా తగిలే విధంగా ఉండకూడదని సూచించారు. అంతేకాకుండా వినాయక విగ్రహాల మండపాల వద్ద నిర్వాహకులు ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉండాలన్నారు. రాత్రి పది తర్వాత, డీజే




ల పర్మిషన్ తెచ్చుకున్న వినాయక చవితి విగ్రహ ప్రతిష్టపాల నిర్వాహకులు, ప్రజలు నిద్రపోకుండా రాత్రి పది గంటల తర్వాత డీజే లను ఉపయోగించవద్దని సూచించారు. భక్తి భజనలతో వినాయక చవితి మండల పాల వద్ద నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా సీపీ కల్మేశ్వర్ ఆదేశాలను బేకాతాలు చేస్తూ వినాయక చవితి మండపాల వద్ద నిబంధనలను పాటించకుంటే శాఖపరమైన చర్యలు చేపడతామన్నారు. వినాయక చవితి పండుగ నిర్వహించే నిర్వాహకులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలని ఆయా పోలీస్ స్టేషన్ ఎస్ఐలు కోరారు.

# జాతీయ రహదారిలో భారీ కేట్ల ఏర్పాట్లు

**సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి**

అక్షర విజేత రఘునాథపల్లి: హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిలోని జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ.. కోమల్ల... గోవర్ధనగిరి గ్రామాల్లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో అనేకమంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతున్నారు దీంతో రోడ్డు ఎక్కాలంటేనే ప్రజలు భయాందోళన చెందుతున్నారు... ఈ నేపథ్యంలోనే రఘునాథపల్లి పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు ఈ తరుణంలో మంగళవారం నిడిగొండ గ్రామం వద్ద బరికెట్లను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగానే ఇటీవల చిన్న పెండ్యాల.. నిడిగొండ గ్రామాల వద్ద ప్రమాదాలు తరుచుగా జరగడంతో వాటిపై దృష్టి కేంద్రీకరించి బరికెట్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. త్వరలో మరిన్ని భద్రత ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## అధిక ధరలు వసూలు చేస్తున్న

# డయాగ్నోస్టిక్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలి:

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్**



**అక్షర విజేత,కరీంనగర్:**కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రస్తుతం 33 దయాగ్నొస్టిక్ సెంటర్స్ ఉండగా ఇవన్నీ కలిసి మూకుమ్మడిగా సిండికేట్ అయ్యి ప్రభుత్వం నిర్ధారించిన రేట్లను తుంగలో తొక్కి స్వయంగా వారే అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని వారు నిర్ధారించుకున్న ధరలను పేద ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ అన్నారు. అనేక ఇబ్బందులు పడుతూ..జబ్బుల బారిన పడిన రోగుల నుండి అధిక ధరలు వసూలు చేస్తూ..సొమ్ము చేసుకుంటున్నారని, ఇదిలా ఉండగా కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఉదార స్వభావంతో సేవను అందిస్తూ..ప్రజలకు ఉపయోగపడుతుంటే, ఈ ప్రైవేటు సంస్థలు డబ్బును సొమ్ము చేసుకుంటూ ప్రజలను పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్లలో ప్రభుత్వం నిర్ధారించిన ధరల పట్టికను (ఏ ఏ పరీక్షకు ఎంత చార్జీ ఉంటుందో) ప్రజలందరికీ కనిపించే విధంగా ఏర్పాటు చేసే నిబంధన ఉన్నప్పటికిని దానిని కనుమరుగు చేసి వారి అసోసియేషన్ నిర్ధారించిన అధిక ధరల పట్టికను చూపుతూ..ప్రజల నుంచి అధిక సొమ్మును వసూలు చేయడం చాలా దారుణమని మహేందర్ మండిపడ్డారు. ఇట్టి విషయమై పలుసంఘాల నాయకులు, జిల్లా కలెక్టర్ కి తదితర వైద్య అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి స్పందించి పలు డయాగ్నొస్టిక్ సెంటర్లు చేసే అరాచకాలను దోపిడిని వెంటనే అదుపు చేసి ప్రభుత్వం నిర్ధారించిన ధరలను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మరియు జిల్లా నాయకులు దేవయ్య, కరుణాకర్, నర్సయ్య, అంకుష్, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నివాసి కృష్ణానదిలో ఆత్మహత్య



**అక్షర విజేత, పెబ్బేరు:**హైదరాబాద్ లోని కిస్మత్పూర్ ఏరియాలో ఉండే చేజర్ల కొండారెడ్డి అనే వ్యక్తి మంగళవారం బీచుపల్లి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో శవమై కనిపించాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చేజర్ల కొండారెడ్డి అనారోగ్య కారణాలతో సిటీ న్యూరో సెంటర్లో అస్తమా కు చికిత్స పొందుతున్నాడు. సోమవారం ఉదయం కాలనీలోనే ఒక గంట వాకింగ్ వెళ్లొస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ,తిరిగి ఎంతకి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు కంప్లైంట్ ఇవ్వగా పోలీసులు సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించి కర్నూలు నంద్యాల బస్సు ఎక్కి నట్లుగా గుర్తించారు. కుటుంబ సభ్యులు బస్సు డ్రైవర్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా వారు అట్టి వ్యక్తి బీచుపల్లి కృష్ణా నది బ్రిడ్జిముందు దిగినట్లు సమాచారం ఇచ్చారు. అట్టి సమాచారం మేరకు కుటుంబ సభ్యులు బ్రిడ్జి కింద వెతకగా కొండారెడ్డి ధరించిన చెప్పులు అగుపించాయి. నదీ తీరం వెంబడి చూడగా పుష్కర ఘాట్ సమీపంలో నీటిలో తేలుతూ ఉన్న ఒక శవాన్ని బయటికి తీసి,వారికి సంబంధించిన వ్యక్తిగా గుర్తించారు. వెంబడె పెబ్బేరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో,పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబంలో ఎవరిని బాధ పెట్టలేక ఈ పని చేసి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కొండారెడ్డి కుమారుడు చేజర్ల వీర రాఘవరెడ్డి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ భూములు, చెరువు, కుంటలని ఆక్రమించి యూనివర్సిటీలు, విద్యాసంస్థల భవనాలు నిర్మించిన మల్లారెడ్డి

**అనురాగ్,యూనివర్సిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై హైడ్రా దృష్టి పెట్టాలని**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్**

**(మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :**తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో హైడ్రా ప్రభుత్వ భూముల్లో, చెరువు, కుంటలలో ఆక్రమించి పెద్ద పెద్ద భవనాలు నిర్మించిన వారి గుండెల్లో బుగులు పుట్టిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.... చెరువులు, కుంటలు ఆక్రమించి, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న మల్లారెడ్డి, అనురాగ్, ఎం ఎల్ ఆర్ ఐ టి విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువులు, కుంటలు కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా బపర్ జోన్, ఎఫ్.టీ ఎల్. లో భవనాలు నిర్మాణాలు చేసి విద్యాసంస్థలను నిర్వహిస్తూ ప్రభుత్వ స్థలాలలను కబ్జాచేసి ప్రైవేట్లు యూనివర్సిటీల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. బఫర్ జోన్, ఎఫ్.టీ. ఎల్ లో నిర్మాణాలు చేసి,చెరువులు, కుంటలు ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మించి, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యాసంస్థల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువులు,కుంటలను ఆక్రమించి యూనివర్సిటీ, విద్యాసంస్థలు నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో భూములు, చెరువులు, కుంటలు అక్రమించిన వారిపై దృష్టి పెట్టాలని హైడ్రా కమిషనర్ కి కోరారు. గత సంవత్సరం మన కండ్లతో చూసాము మల్లారెడ్డి యూనివర్సిటీ దగ్గర ప్రభుత్వ చెరువు, కుంటలలో నాలల లను మూసి వేయడం వల్ల విద్యాసంస్థల్లో భవనాల్లో వర్ధనీరు చేరి మునిగిపోయిన దృశ్యాలు మనం చూసాం. మూసివేసిన చెరువు, కుంటల నాలలను తెరిపించేటట్టుగా హైడ్రా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిర్మించిన విద్యాసంస్థల భవనాలు చెరువు,కుంటలల ఆక్రమించి భవనాలు నిర్మించాలని అనేకసార్లు ఆరోపణలు చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ప్రభుత్వ భూములను, చెరువు కుంటలను కాపాడుకునే విధంగా చర్యలు చేపట్టడం మంచి పరిణామం అన్నారు. మేడ్చల్ జిల్లాలో అక్రమించిన ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను కాపాడాలని హైడ్రా కమిషనర్ కి కోరారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు డబ్బులు సంపాదించడం కోసం ప్రభుత్వ చెరువు, కుంటలను, భూములను ఆక్రమించి విద్యాసంస్థలు నిర్మించి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఎస్ఎఫ్ఐగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల అధ్యక్షుడు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అనిల్ మనీష్ తరుణ్ రాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) :**



మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలోని జీనోమ్ వ్యాలి పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన తుర్కపల్లి లోని జినోమి వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ కు చెందిన రాకేష్ సెర్వి(35) గత కొంతకాలంగా షామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామంలో నివాసం ఉంటూ కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఇటీవల వ్యాపారంలో నష్టపోవడంతో మనస్థాపనతో ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడ. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కవితకు బెయిల్ తో ...

## బిఆర్ఎస్, బిజేపీలో విలీనం ఖాయం.

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**అక్షర విజేత,మానకొండూరు:**మద్యం కేసులో అరెస్టయి తీహార్ జైలులో 166 రోజులుగా రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితకు బెయిల్ లభించడం ద్వారా బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలో విలీనమవడం ఖాయమని తేలిపోయిందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కవితకు బెయిల్ లభించడం బీజేపీ ద్వారా బీఆర్ఎస్ కు లభించిన విజయమని ఆయన పేర్కొన్నారు. దాదాపు ఐదు మాసాలుగా రిమాండ్ ఖైదీగా జైలు జీవితం అనుభవించాల్సి రావడం బీఆర్ఎస్ వర్గాలకు ఊహించని పరిణామమని, పలుమార్లు బెయిల్ పిటిషన్లు వేసినా న్యాయస్థానం తిరస్కరిస్తుండటంతో బీఆర్ఎస్ నాయకులు సహనం కోల్పోయి సుప్రీం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వచ్చారని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఒక వైపు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ గడ్డు పరిస్థితులు ఎదుర్కొనడం, మరో వైపు కవితకు బెయిల్ లభించకపోవడంతో.. తప్పని సరి పరిస్థితుల్లో బీఆర్ఎస్ బీజేపీ పంచాన చేరాల్సి వచ్చిందని, అందులో భాగంగానే పార్టీని విలీనం చేసే విషయమై ఆ పార్టీ ముఖ్య నేతలు కమలనాధులతో రహస్య మంతనాలు సాగించారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలో కవితకు బెయిల్ లభించడం ఆ అనుమానాలకు ఆస్కారం కలిగిస్తున్నదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.

# మట్కా స్తావరంపై పోలీసుల దాడి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని మిర్చి కాంపౌండ్ నందు ఆన్ లైన్ లో మట్కా నిర్వహిస్తున్న ముఠాపై పోలీసులు మంగళవారం సాయంత్రం దాడి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఒకటవ టౌన్ ఎస్.హెచ్.ఓ విజయ్ బాబు తెలిపారు. తమకు పట్టుబడ్డ వారిలో నిందితులు మొహమ్మద్ ముజాహిద్, షేక్ హమీద్, షేక్ నాజర్ అను వ్యక్తులను టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో మట్కా రాయుళ్లపై దాడిచేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 29,690 రుపాయల నగదు తోపాటు, 3 సెల్ ఫోన్స్ స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిని వన్ టౌన్ కు తరలించామని తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మండలంలో జరిగే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా చూడాలని భీంగల్ సీఐ నవీన్ కుమార్ ప్రజలను కోరారు. వినాయక చవితి పండగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు సిఐ నవీన్ కుమార్ తో పాటు ఎస్సై మహేష్ మండలంలోని యూత్ సభ్యులు, మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అంటే అన్ని మతాల సమ్మేళనమని అన్నారు. వినాయక చవితి సందర్భంగా పోలీస్ సూచనలు పాటించాలని, డిజెలకు అనుమతి లేదన్నారు. 6 ఫీట్ల కంటే ఎత్తు గల వినాయకుడి సమాచారం ఇవ్వాలని, కరెంట్ వైర్లు తాకాకుండా చూసుకోవాలని, మండపంలో రెండు బాక్సులు మాత్రమే పెట్టుకోవాలని, నిమర్జనం చేసేటప్పుడు మద్యం సేవించకుండా భక్తితో నిమజ్జనం చేయాలని, వినాయక నిమజ్జనానికి పెట్టుకున్న ట్రాక్టర్, లారీ డ్రైవర్లు ఎప్పుడు బండి వెంటే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బండిని విడిచి ఎక్కడికి వెళ్ళరాదని అన్నారు. వినాయకుడిని నిర్వహకులు లేకుండా రోడ్డుపై ఆగితే వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## సీఐ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:**కల్వకుర్తి పట్టణ సీఐ నాగార్జున వాల్మీకి జన్మదిన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పవన్ వాల్మీకి ఆధ్వర్యంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు.సీఐ ని కలసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో భరత్ వాల్మీకి, శివ యాదవ్, తదితరులు ఉన్నారు...

## షీ టీమ్స్, టి సేఫ్ యాప్ పై అవగాహన

**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్(ఐపీఎస్)ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వరంలో మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద జిల్లాలోని ఎస్సీ హాస్టల్ నందు 70 మంది బాలికలకు షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ మరియు (టీ సేఫ్) యాప్ ను ప్రయాణికులు ఆటోలలో ప్రయాణిస్తున్నప్పుడు ఉపయోగించుకోవాలని తెలిపినారు. ప్రతి మహిళ సెల్ లో (టి సేఫ్) యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని తెలిపినారు.ఈ కార్యక్రమం నందు షీ టీమ్స్ ఏఎస్ఐ ఆనందం, మహిళ కానిస్టేబుల్ అరుణ, పార్వతి.భరోసా సెంటర్ నుండి సాహితీ,(ఏ హెచ్ టి యు) నుండీ సుప్రజ, హాస్టల్ వార్డెన్,సుజాత మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కోర్టులు, పాలకులది కాదు... ప్రకృతి ప్రకోపమిదే న్యాయం

దేశంలో మహిళలపై జరుగుతున్న అఘత్యాలపై పబ్లిక్ రియాక్షన్ చూస్తూనే ఉన్నాం, త్వరితగతిన పరిష్కారం చేయాలని డిమాండ్?తో కోర్టులపై, పాలకులపై, సొసైటీ

సైంటిస్టులపై, ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. మొన్న నిర్భయ, నిన్న దిశ, ఇప్పుడు కలకత్తా ఘటన, తాజాగా అసోం మైనర్ బాలికపై అత్యాచారం... ఇలా మహిళలపై దాడులు వెలుగులోకి వస్తూనే ఉంటున్నాయి.. పాలకుల ద్వారా పరిష్కారాలు కనిపించడం లేదు. ఎవరి వ్యవహార శైలి ఏమైనా గానీ ప్రకృతి ప్రకోపం మాత్రం విడిచిపెట్టదు. దీనికి ఊదాహారణ అసోం మైనర్ బాలిక అత్యాచార నిందితుడు చెరువులో పడి చనిపోవడమే.అసోంలోని నాగోస్ జిల్లాలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసిన కేసులో ప్రధాన నిందితుడు తఫాజుల్ ఇస్లామ్. శనివారం తెల్లవారుజామున పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేసి చెరువులో దూకి మరణించాడు. బాలికపై అత్యాచారం చేసిన ముగ్గురు నిందితుల్లో ఒకడు. అయితే ఇస్లాంను సీన్ రీ క్రియేషన్ చేసేందుకు తీసుకెళ్తే సరస్సులో దూకి తప్పించుకునేందుకు ప్రయత్నించాడని పోలీసులు తెలిపారు. చెరువులో దూకిన ఇస్లాం కోసం రెండు గంటలుగా సెర్చ్ ఆపరేషన్ చేసి డెడ్ బాడీని బయటకు తీసినట్లు చెప్పారు. తప్పించుకున్న నిందితుడిని పట్టుకునే క్రమంలో కానిస్టేబుల్ కూడా గాయపడినట్లు పోలీసులు అధికారికంగా చెప్పారు.

బాలిక ట్యూషన్ నుంచి వస్తుండగా ముగ్గురు బైకులతో వచ్చి అత్యాచారానికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో బాలికను చెరువు సమీపంలో ఉండటంతో స్థానికులు

పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇద్దరిని అదులోకి తీసుకుని మూడో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటపై వందలాది మంది అసోమీలు రోడ్లపైకి వచ్చి నిరసన జ్వాలలు

రేకిత్తించారు. నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం హిమంత బిస్వాశర్మ కూడా కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.

అయితే ఈ ఘటనపై కొందరు విమర్శలు కూడా చేస్తున్నారు. దేశంలో జనాగ్రహం ఎక్కువగా కనిపిస్తున్న తరుణంలో ఏదో ఒక ఎర వేయక తప్పదు. ఘటనలపై ఆగ్రహాన్ని తగ్గించాలంటే పరిష్కారం మార్గం చూపించాల్సిందే. అందుకే నిందితుడు ఇస్లాంను ఎరగా వేశారని ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయి. సీఎం స్థాయి నుంచి కఠిన శిక్షలు

వేస్తామని జనానికి హామీ ఇవ్వడంతో రీ క్రియేషన్ పేరుతో నిందితుడిని హత్య చేశారని ఆరోపణలు. ముగ్గురిలో ప్రధాన నిందితుడిని టార్గెట్ చేశారు. మరో ఇద్దరిని మాత్రం పరోక్షంగా రక్షిస్తున్నారని వాదనలు వస్తున్నాయి. ఇంతటి సాంకేతిక టెక్నాలజీ యుగంలో బందోబస్తు లేకుండా సీన్ రీ క్రియేషన్ చేస్తారా...? చెరువులో నిందితుడు 2 గంటలుగా ఊపిరి బయటకు రాకుండా ఉండగల్గుతారా...?, ఎప్పటి నుంచో వస్తున్న సాంప్రదాయం లేక్కనే పోలీసుల యాక్టింగ్ కనిపిస్తోందని విమర్శకులు ఆరోపిస్తున్నారు.



ఘటన ఏదైనా, పరిష్కారం ఏ మార్గమైనా న్యాయం జరిగిందనే సంతృప్తి వచ్చింది. చెరువు దగ్గర బాలిక ఏవిధంగా అయితే అపస్మారక స్థితిలో పడేశారో... నిందితుడు తఫాజుల్ ఇస్లామ్ కూడా చెరువుతో మరణించాడని, పాలకులు, కోర్టులు, పరిష్కారం చేస్తాయో, లేదో గానీ ముందుగా ప్రకృతి ప్రకోపమే నిందితుడి ఆలోచనలను నిర్వీర్యం

చేసి కఠినంగా శిక్షించిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు పబ్లిక్.

====== పట్ట. హరినాథ్ =======

### ఆంధ్రప్రదేశ్ టూ మహారాష్ట్ర.

# అంతరాష్ట్ర మారకద్రవ్యాల ముఠా అరెస్ట్.

**ఇబ్రహీంపట్నంలో భారీగా గంజాయి పట్టివేత.**

**35 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్న ఎస్ఓటి పోలీసులు.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో :**ఇబ్రహీంపట్నంలో భారీగా గంజాయి పట్టుకున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర నాసిక్ కు చెందిన వాల్మీక్ రూపా మోహితే(53), ఆరు నెలల క్రితం మహారాష్ట్ర నుంచి విశాఖపట్నంకు కూరగాయల మార్కెట్ కు ఉల్లిలోడును తరలిస్తుండగా, వైజాగ్ లోని బటుదేవరం తిరుపతి మార్కెట్లో గంజాయిని వినియోగిస్తున్నాడని, ఆ అలవాటు రాను రాను ఏకంగా గంజాయిని రవాణా చేసే స్థాయికి ఎదిగాడు. గంజాయిని తరలించేందుకుగాను తిరుపతిలో ఇద్దరు వ్యక్తులను సంప్రదించేవాడని, స్నేహం చేసి తన పని సులువు చేసుకున్నాడు. ఇంతలోనే అతనికి భటు దేవరామ్ చవాన్(39)వృత్తి వ్యాపారం చేసుకునేవాడు.ఇదే అదునుగా భావించిన చౌహన్ గోవిందరావు రాంబాబులతో కలిసి గంజాయి రవాణా చేస్తూ,విక్రయిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం సమాచారం అందుకున్న ఎస్ఓటి పోలీసులు మారుతి స్విఫ్ట్ కార్లో తరలిస్తున్న గంజాయిని



తనిఖీ చేసి పట్టుకున్నారు ఎస్ఓటి.పోలీసులు.సినిమా తరహాలో రవాణా చేస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర మారకద్రవ్యాల ముఠాను ఇబ్రహీంపట్నం పోలీసులతోపాటు ఎస్ఓటి మహేశ్వరం సిబ్బంది కలిసి ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్న గంజాయి వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు.వాహనంలో 60కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.దీని విలువ సుమారు 35 లక్షల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు.కీలక నిందితుడు వాల్మీకి దేవ్రం చౌహాన్ ను అరెస్టు చేశామని అన్నారు.మరో ఇద్దరు నిందితులు గోవిందరావు,రాంబాబు పరారీలో ఉన్నాడని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు...

# సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.

**మాడ వెంకట్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి.**

**అక్షర విజేత,మానకొండూరు:** మంగళవారం మానకొండూరు మండలంలో బీజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో..సభ్యత్వ నమోదు మండల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..కార్యకర్తలు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి పోలింగ్ బూత్ లో బీజెపి సభ్యత్వాలను చేసి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి మరియు రంగు భాస్కరాచారి మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజెపి అని, ఇట్టి పార్టీలో సభ్యులుగా చేర్పించడం, చేరడం గొప్ప విషయమని అన్నారు. కార్యకర్తలు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి బీజెపి సభ్యత్వాలను అధిక సంఖ్యలో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి, ఎస్టి మోర్చ జిల్లా కార్యదర్శి మొగలి శ్రీనివాస్, గీత కార్మిక జిల్లా కన్వీనర్ పూదరి రమణా గౌడ్, మండల కోఆర్డినేటర్లు మియాపురం లక్ష్మణాచారి, కంది రాజి రెడ్డి, వంగల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శిలు సున్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వుశకోయిల రమేష్, కార్యదర్శి ఆరేపల్లి సునంద్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు ఆరెల్లి శ్రీహరి, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, ఈస్ట్ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు మాచర్ల కోటేశ్వర్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కోంద్ర సురేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శి పూసల సాయి సాయికుమార్, పిట్టల అజయ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు వైద వైదిక రావు, గంగాదేవి శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, వంగల విష్ణు, పోతునురి రాజు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఉత్సవాలు సజావుగా జరిగేలా చూసుకోవాలి.

గణేష్ ఉత్సవాలపై ఆయా శాఖల

అధికారులతో పోలీసులు సమావేశం.

శంషాబాద్ డిసిపీ రాజేష్ వెల్లడి.

హాజరైన ఆర్డివో,మున్సిపల్ కమిషనర్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్.!

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:**గణేష్ ఉత్సవ్ నిర్వాహకుల ఆందోళనలను సజావుగా జరుపుకోవడానికి,విజయవంతంగా అమలు చేయడానికి అన్నీ శాఖల అధికారులు కలిసి ఉండాలని సూచించారు శంషాబాద్ డిసిపీ రాజేష్.సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గాను,షాద్ నగర్ ఏసీపి రంగస్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ ల్లో వినాయక చవితి పండుగ ఉత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సామన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిసిపి రాజేష్ మాట్లాడుతూ,,,భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని,ప్రణాళికలు విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సహకారం తీసుకోవాలని కోరారు.పండుగను ప్రశాంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుని




పని చేయాలని సూచించారు.డివిజన్ చుట్టుపక్కల చెరువుల వద్ద తీసుకోవాల్సిన చర్యల పట్ల సూచనలు చేశారు.నిమజ్జనం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ కార్యాలయం ఏవో జ్యోతి,మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జగన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, ఆయా మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు,విద్యుత్ శాఖ ఏఈలు,పంచాయతీరాజ్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు,కడ్తాల్,ఆమనగల్ ఇన్స్పెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు...

# ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్న ప్రతి ఇంటికి వెంటనే ఇంటి నంబరు వేయాలి

సిపిఎం పార్టీ డిమాండ్

**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి**సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ వేయాలని వీధి దీపాలు పెట్టాలని మున్సిపల్ ఆఫీస్ ముందు సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రవీందర్ కి ఇవ్వడం జరిగింది. దీనికి ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా పెద్ద పట్టణం జిల్లా హెడ్ క్వార్టర్ పార్లమెంట్ నియోజకవర్గం రోజురోజుకు పెరుగుతున్న పట్టణం జిల్లాలో ఉన్న మండలాల ప్రజలు చిన్న చిన్న ఇళ్ల స్థలాలు కొనుక్కొని ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారు.అదేవిధంగా కొంతమంది పేద ప్రజలు కూలి పనుల కోసం పిల్లల చదువుల కోసం పట్టణానికి వచ్చి కూలి పని చేసుకుంటూ పిల్లల చదివించుకుంటూ రెక్క ఆడితే కడుపు నిండే పేదప్రజలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసింది. కాబట్టే ఆక్రమానికి గురైన ప్రభుత్వభూమిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోవెలికి తీసి గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని అన్నారు. 2014లో ఇంటి నెంబర్లు ఇచ్చారు. ఇచ్చి పది సంవత్సరాలైనా ఇప్పటివరకు ఇంటి నెంబర్లు వేయలేదని విమర్శించారు. ఇంటి నెంబర్లు లేకపోవడంతో పిల్లల చదువులకు



కుల ధృవీకరణ పత్రం ఆదాయం ఇతర సర్టిఫికెట్లు అధికారులు ఇవ్వడం లేదని అన్నారు. దీనితో పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా కరెంటు మీటర్లు కూడా ఇవ్వడం లేదని అన్నారు.పట్టణంలో వీధిలైట్లు లేక చీకటి మయంగా తయారైందని విమర్శించారు. పట్టణంలో సెంటర్ లైటింగ్ అవుట్ కట్స్ కాలనీలలో వీధిలైట్లు లేక పట్టణ సెంటర్కు కూలి పని కోసం వచ్చి పోయే మహిళలు భయాందోళనకు గురవుతున్నారని ఉన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఇంటి నెంబర్లు వీధి దీపాల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న,తోట శ్రీనివాస్, బానోతు వెంకన్న, మచ్చ వెంకన్న,కోటి ,మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విచారణ పూర్తి కావడంతో బెయిల్ మంజూరు

క్లారిటీ ఇచ్చిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధాన కారణాలు చెప్పింది. సీబీఐ తుది చార్జిషీటు దాఖలు చేయడం, ఈడీ కూడా దర్యాప్తు పూర్తి చేయడం, ఇప్పుడు నిందితురాలు జైల్లో ఉండాల్సిన అవసరం లేదని.. మహిళగా కూడా పరిగణనలోకి తీసుకుని బయిల్ మంజూరు చేస్తున్నట్లుగా సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సుదీర్గ విచారణ జరిపిన సీబీఐ అనేక అనుబంధ చార్జిషీట్లు దాఖలు చేస్తూ వస్తోంది. గత నెలలో తుది చార్జిషీటు దాఖలు చేసింది. దర్యాప్తు అంతా పూర్తయింది. సాదారణంగా దర్యాప్తునకు ఆటంకాలు కలిగిస్తారన్న ఉద్దేశంతోనే నిందితుల్ని ఎక్కువ కాలం జైల్లో ఉంచుతారు. సీబీఐ తుది చార్జిషీటు దాఖలు చేసినట్లుగా కోర్టుకు తెలిచేయడంతో కవిత తరపున్యాయవాదులు చురుకుగా కదిలారు. ఈ పాయింట్ ను ప్రధానంగా తమ వాదనల్లో ప్రస్తావించారు. అవి ఫలించాయని.. తాజా తీర్పును బట్టి స్పష్టమవుతోంది. దర్యాప్తు పూర్తైంది. చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. నిందితురాలు ఇంకా కస్టడీలో ఉండాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేశారు. కవిత ఐదు నెలలుగా జైలులో ఉన్నారని... కేసు విచారణ త్వరగా పూర్తయ్యే సూచనలు కనిపించడం కనిపించనందున.. ఇతర కేసుల్లో చెప్పినట్లే విచారణ ఖైదీలు జైల్లో ఉండి శిక్ష అనుభవించకూడదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. సీబీఐ నమోదు చేసిన కేసు ఆధారంగా .. కొత్త కేసులు నమోదు చేసి విచారణ జరిపిన ఈడీ కూడా దర్యాప్తు పూర్తి చేసింది. చార్జిషీటు దాఖలు చేయాల్సి ఉంది. ఇప్పుడు కవిత ను జైల్లో ఉంచడానికి బలమైన కారణాలను ఈడీ చెప్పలేకపోయింది. దర్యాప్తు పూర్తయినందున ప్రభావితం చేసే అవకాశం లేదు. అందుకే ఈడీ కూడా కవిత బెయిల్ కు వ్యతిరేకంగా బలమైన వాదన వినిపించలేకపోయారు. కవిత మహిళ కావడం కూడా బెయిల్ మంజూరుకు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంది. ఆమె తరచూ అస్వస్థతకు గురవుతున్న విషయాన్ని లాయర్లు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మహిళల్ని సుదీర్ఘ కాలం జైల్లోపెట్టడంపై సరి కాదని వాదనలు వినిపించారు. ఈ వాదనలపై సుప్రీంకోర్టు ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసినప్పటికీ చివరికి బె?ల్ మంజూరుకు కారణాల్లో మహిళ కావడం కూడా ఒకటిగా ప్రకటించి..బెయిల్ మంజూరు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇంకా కేజ్రీవాల్ మత్రమె బెయిల్ పొందాల్సి ఉంది. సిసోడియా కూడా ఇటీవల బెయిల్ పొందారు. ఆయన ఏడాదికిపైగానే జైల్లోనే ఉన్నారు. కేజ్రీవాల్ కూడా ఎన్నికల సందర్భంలో మధ్యంతర బెయల్ పొందారు కానీ.. మళ్లీ జైలుకు వెళ్లారు. ఆయనకు ఈడీ కేసులో బెయిల్ మంజూరు అయింది. సీబీఐ కోసులో ఇంకా బెయిల్ రావాల్సి ఉంది. ఢిల్లీ లిక్కర్ కేసు నిందితులకు వరుసగా బెయిల్స్ వస్తున్న విధానం చూస్తే.. కేజ్రీవాల్ కూడా బెయిల్ లభించవచ్చని అంచనా వేస్తున్నారు.

గులాబీ సంబరాలు

కవితకు బెయిల్ రావడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కవిత అంటే కేసీఆర్ బిడ్డ మాత్రమే కాదని.. ఆమె తెలంగాణ బిడ్డ అని మాజీ హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆమె మరింత బలంగా పార్టీలో పని చేస్తారని తెలిపారు. కేసీఆర్ చెప్పినట్టే కవిత కడిగిన ముత్యంలా బయటకు వచ్చారన్నారు బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్. కవితను హింసించి కేంద్ర ప్రభుత్వం ఏం సాధించిందని ప్రశ్నించారు

## ఓటర్ జాబితా రూపకల్పకై దృష్టి

పల్లెల్లో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. తాజాగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితాకు షెడ్యూల్ విడుదల చేయడంతో దసరా నాటికి ఎన్నికలు రావచ్చనే అంచనాలతో ఆశావాహులు సందడి చేస్తున్నారు.రిజర్వేషన్లలో మార్పులు ఎలా ఉన్నా పోటీకి సిద్ధమే అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన నాయకులు, స్వచ్ఛంద సామాజిక సేవకులు పోటీవైపు దృష్టి పెట్టారు. ఎన్నికల సంఘం సెప్టెంబరు 6న గ్రామపంచాయతీల ఎన్నికలకు సంబంధించి ఓటరు ముసాయిదా జాబితాను జారీ చేయనుంది. దీనిపై 7వ తేదీ నుంచి 13 వరకు డీపీవోలు, ఎంపీడీవోలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. 19వ తేది లోగా అభ్యంతరాలను పరిష్కరించి 21న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. దీంతో పాటు ఎన్నికల కమిషన్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమావేశాలు కూడా నిర్వహిస్తోంది. ఈ నెల 29న రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ కూడా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల జాబితాపై సెప్టెంబరు 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులతో జిల్లా, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్రఎన్నికల సంఘం 2019 సంవత్సరంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించారు. ఈసారి కూడా మూడు విడతల్లోనే ఎన్నికలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నికల సంఘం 200 మంది ఓటర్లతో ఉండే విధంగా బూత్‌ను ఏర్పాటు చేయడం, బూత్‌లో ఒక ప్రీసైడింగ్ అధికారి, పోలింగ్ అధికారి, 201 నుంచి 400 మంది ఓటర్లు ఉన్న బూత్‌లో ఒక ప్రీసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 600 మంది ఉండే పోలింగ్ బూత్‌లో ఒక ప్రీసైడింగ్ అధికారితోపాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించే విధంగా సిబ్బంది వివరాలను సేకరించి టీపోల్ సాఫ్ట్‌వేర్‌లో పొందుపర్చారు.

## రణరంగంగా మారిన కోల్ కత్తా

**కోల్ కత్తా, ఆగస్టు 27**పశ్చిమ బెంగాల్ కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన మమత ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ ఘటనపై నిరసనలు మరింత ఉధృతమయ్యాయి. దీనికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, పలు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. విద్యార్థి సంఘాలు మంగళవారం సెక్రటేరియట్‌ను ముట్టడికి పిలుపునిచ్చాయి.. కోలక్‌కతాలో 'పశ్చిమబంగా ఛాత్రో సమాజ్' పెద్ద ఎత్తున నిరసన చేపట్టింది. 'నబన్నా అభియాన్' పేరుతో విద్యార్థులు భారీ ర్యాలీని చేపట్టారు.సెక్రటేరియట్‌ను ముట్టడి నేపథ్యంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య పలు చోట్ల ఘర్షణ చెలరేగింది. విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మార్చ్‌లో పాల్గొన్న ఆందోళనకారులు.. బారికేడ్లను బద్దలుకొట్టేందుకు ప్రయత్నించారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వారిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేయడంతోపాటు గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ ఆందోళనకు ఎలాంటి అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు. హింసకు పాల్పడితే సహించేది లేదని పేర్కొంటున్నారు. కాగా.. ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి.పోలీసులు లాఠీఛార్జ్ చేసినప్పటికి , భాష్పవాయువు ప్రయోగించినప్పటికి ఆందోళనకారులు వెనక్కి తగ్గలేదు. హౌరా బ్రిడ్జి దగ్గర బైఠాయించారు. ప్రస్తుతం హౌరా బ్రిడ్జిపై విద్యార్థులు ధర్నా కొనసాగిస్తున్నారు.. లాఠీఛార్జ్‌లో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు పేర్కొంటున్నారు. భారీ ఆందోళనల నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కోల్‌కతాలో హై టెన్షన్ నెలకొంది..ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థినిపై హత్యచారం కేసు దర్యాప్తును సీబీఐ ముమ్మరం చేసింది.. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య జరిగింది.. ఈ కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు లై డిటెక్టర్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఇప్పటివరకు ఆర్‌జీ కర్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌తో సహా ఆరుగురికి పాలిగ్రాఫ్ టెస్టులు నిర్వహించి వివరాలు సేకరించారు.